
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
5
శుక్రవారం 21 నవంబరు 2025



రాజధానిపై ఫోకస్

- ఒక్కో సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు
- డిసెంబరు 15 నుంచి పెగ్ మార్కింగ్, హద్దురాళ్ల ఏర్పాటు
- వచ్చే పార్లమెంటు సమావేశాల్లో అమరావతి బిల్లు?
- ప్రతి నెలా మూడో శనివారం రైతు జేఏసీతో సీఆర్డీఏ సమావేశం
- రాజధాని రైతుల సమావేశం నేపథ్యంలో సీఆర్డీఏ స్పందన

6



ప్రజా గొంతుకై.. పరిష్కారమై..

ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ 'అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా'..ఫలితాలు

- వినుకొండలోని గాయత్రి నగర్, కొట్నాల్ల వీధికి మహర్దశ
- రూ.63.60 లక్షల వ్యయంతో రహదారులు, కాలువల నిర్మాణం
- నేడు ప్రారంభించనున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



గాయత్రినగర్‌లో సిమెంట్ రోడ్ల నిర్మాణ శిలాఫలకం ఆవిష్కరించిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు (పాత చిత్రం)

(వినుకొండ, ఆంధ్రజ్యోతి)

వినుకొండ పట్టణంలోని గాయత్రినగర్, కొట్నాల్ల వాసులను ఏళ్ల తరబడి వేధిస్తున్న సమస్యలకు పరిష్కారం లభించింది. ఆంధ్రజ్యోతి - ఏబీఎన్ వారి గొంతుకగా మారి పాలకులు, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లింది. 'అక్షరం అండగా పరిష్కారమే అజెండా' పేరిట ఆంధ్రజ్యోతి -ఏబీఎన్ ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అధ్యక్షతన సదస్సులు నిర్వహించింది. ఈ సదస్సుల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని తాము ఎదుర్కొంటున్న సమస్యలను చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, మునిసిపల్ అధికారులు, కౌన్సిలర్లు విన్నారు. సదస్సులో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రోడ్లు లేవన్నారు.. కొత్త సిమెంట్ రోడ్లు వచ్చాయి. డ్రెయినేజీ సమస్యా పరిష్కారమైంది. సుదీర్ఘ కాలంగా అయా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం (మిగతా 6వ పేజీలో)

అక్షరం అండగా.. పరిష్కారమే అజెండాగా..



గాయత్రినగర్‌లో కాలువ కట్ట గ్రావెల్ రోడ్డు




రూ.17.60 లక్షలతో ప్రగతి పనులు

రూ.45 లక్షలతో రహదారుల నిర్మాణం

కొత్తగా ఏర్పాటైన గాయత్రి నగర్ కాలనీలో గత ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్ట లేదు. తమ గోడును ఆంధ్రజ్యోతి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలు వినిపించారు. జీవీ ఆంజేయులు స్థానిక వీధుల్లో పర్యటించారు. మహిళలు ఎక్కడికక్కడ సమస్యలకు సంబంధించిన అర్జీలను అందజేశారు. సాగర్ కాలవ కట్ట మొదటి వీధిలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని కోరారు. రూ.45 లక్షల వ్యయంతో రెండు వీధుల్లో సిమెంట్ రోడ్లు నిర్మించారు. ఈ రహదారులను జీవీ ఆంజనేయులు ప్రారంభించనున్నారు.



నాడు.. గాయత్రినగర్‌లో గ్రావెల్ రోడ్డు



నేడు నిర్మించిన సిమెంట్ రోడ్డు

కొట్నాల్ల వీధి వైసీపీ పాలనలో ఐదేళ్లుగా అభివృద్ధికి నోచుకోలేదు. తాగునీటి పైపులైన్ కోసం సిమెంట్ రోడ్డు పగల గొట్టి వదిలేశారు. మురుగు కాలువలు లేక అక్కడి ప్రజలు ఇక్కట్లు పడ్డారు. ఈ వీధిలో పేద ముస్లిం మైనార్టీ వర్గాలు నివశిస్తున్నాయి. ఇచ్చిన మాటకు కట్టుబడిన జీవీ కొట్నాల్ల వీధి అభివృద్ధికి బాటలు వేశారు. రూ.17.60 లక్షల వ్యయంతో ఆ ప్రాంత వాసులు కోరిన ప్రగతి పనులను చేపట్టి పూర్తి చేయించారు.



అధ్వాన స్థితిలో కొట్నాల్ల వీధి



సీసీ రోడ్డు, మురుగు కాలువలు

నిరంతరాయంగా విద్యుత్ అందించాలి

- కరెంటు లైన్ల మరమ్మతుల్లో నిర్లక్ష్యం వద్దు
- పల్నాడు సమీక్షలో సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి

జొన్నలగడ్డ(నరసరావుపేట రూరల్), నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపి, వినియోగదారులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి ఆదేశించారు. జొన్నలగడ్డలోని విద్యుత్ కార్యాలయంలో గురువారం పల్నాడు సర్కిల్ అధికారులతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 33 కేవీ, 11 కేవీ, ఎల్‌టీ లైన్లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సర ఫరా జరిగేలా చూడాలన్నారు. బకాయిల వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. విద్యుత్ శాఖ పనితీరుపై చేపట్టిన సర్వేలో సం తృప్తి స్థాయిలో స్పందన వచ్చిందని, దానిని నూరు శాతం వచ్చేలా చూడాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యాలను సా ధించే దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ గృహా లకు ఉచితంగా సోలార్ ప్యానెళ్లను అమర్చే అంశంపై కూడా అవ గాహన కల్పించాలని తెలిపారు. కుసుమ్ పథకంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఇది రైతులకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్లు ఎ.మురళీకృష్ణ యాదవ్, టి.వి.ఎస్.ఎన్.మూర్తి, వెంకటేశ్వర్లు, ఎస్ఈ ప్రత్తిపాటి విజయ కుమార్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పుల్లారెడ్డి

లిఫ్టుల పునరుద్ధరణకు రూ.30 లక్షలు

పసుమర్రులో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని పసుమర్రులో రెండు ఎత్తిపోత పథకాల పునరుద్ధరణకు రూ.30 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పసుమర్రు గ్రామంలో గురువారం రెండు ప్రాథమిక పాఠశాలలలో రూ.20 లక్షలతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణ పనులకు, రూ.6 లక్షలతో చేపట్టే గ్రావెల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. పసుమర్రులో 6 వేల ఎకరాలకు సాగునీరు, గ్రామానికి తాగునీరు అందించే రెండు లిఫ్టులతో పాటు, ఇతర గ్రామాల్లోని లిఫ్టులను కూడా శరవేగంగా పునరుద్ధరిస్తామని చెప్పారు. త్వరలోనే టెండర్లు పిలవనున్నట్లు చెప్పారు. పసుమర్రుతో పాటు గణపవరం, మానుకొండవారిపాలెం, దండమూడి గ్రామాలను గత ప్రభుత్వం చిలకలూరిపేట మున్సిపాలిటీలో విలీనం చేసి అభివృద్ధిని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, జనసేన నేత తోట రాజా రమేష్, టీడీపీ నేత సదాశివరావు, మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, నాయకులు సుబ్బారావు, శ్రీనివాసరావు, గద్దె చౌదరి, చైతన్య, కిశోర్,శరత్, రఫి పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

చెత్త పన్ను చెల్లించవద్దు

- కమిషనర్ జస్వంతరావు



నరసరావుపేట, నవంబరు 20 (ఆం ధ్రజ్యోతి): చెత్త సేకరణకు డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి ఇంటి నుంచి మునిసిపాలిటీ ప్రతి రోజు చెత్త సేకరిస్తుందని మునిసిపల్ కమిషన్ జస్వంతరావు శుక్రవారం తెలిపారు. 'చెత్తలో చిల్లరవేట' అనే శీర్షికన ఆంధ్ర జ్యోతిలో చెత్త పన్ను అక్రమా లపై వెలు వడిన కథనానికి కమిషనర్ స్పందించారు. అనధికారికంగా చెత్తకు పన్ను వసూలు చేస్తున్న మిత్ర పారిశుధ్య పనివారుల సేవా సంఘానికి నోటీసులు జారీ చేసినట్టు కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర విజన్ 2047లో భాగంగా ప్రత్యేక పారిశుధ్య పనులు చేస్తున్నామన్నారు. ప్రజలపై భారంగా ఉన్న చెత్త పన్నును ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. నరసరావుపేట పురపాలక సంఘ పరిధిలోని వ్యాపార సంఘాలు, అపార్ట్‌మెంట్ నివాసితులు, పట్టణ ప్రజలు ఎవరూ చెత్త సేకరణను ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రైవేటు వ్యక్తులు చెత్త సేకరణ కు..నగదు అడిగితే.. మునిసిపల్ కార్యా లయం 08647-222001 లేదా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు 98499 06584, 76809 05747 నంబర్లకు సమాచారం ఇవ్వాల న్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసు కుంటామని చెప్పారు.

ఇంపాక్ట్ ఆంధ్రజ్యోతి

రూ.3.70 కోట్లు హాంఫట్

- వైసీపీ హయాంలో చేయని పనులకు బిల్లులు
- తమ వాటాను అకౌంట్‌కు బదిలీ చేయించుకున్న ఏఈలు

పిడుగురాళ్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తట్ట మట్టి పోయలేదు.. బొచ్చ సిమెంట్ వేయలేదు.. అయినా రూ.3.70 కోట్లు కొట్టేశారు. వైసీపీ హయాంలో ఆకురాజుపల్లె, తంగెడ మేజర్ల పరిధిలో జరగని పనుల పేరుతో అధికారులు కాంట్రాక్టర్లు ప్రజాధనాన్ని కలిసికట్టుగా దోచేసుకున్నారు. మాచవరం మాజీ నేత తనయుడు, దాచేపల్లి మండలంలో ముఖ్య నేతలు, గురజాలకు చెందిన వైసీపీ నేత అప్పటి సాగునీటిశాఖ అధికారులతో కలిసి ప్రజాధనాన్ని మింగేశారు. 2019-24 మధ్య పిడుగురాళ్ల ఎన్ఎస్పీ సబ్ డివిజన్ పరిధిలో తంగెడ, ఆకురాజుపల్లె మేజర్లు, మైనర్ల కాల్వల మరమ్మతులకు మొదటి దఫాగా 2021-22లో 12 పనులకు రూ.కోటి 14 లక్షల 35 వేలు, రెండో విడతలో 20 పనులకు రూ.కోటి 92 లక్షల 78 వేలు, మూడో విడతలో 2022-23లో ఆరు పనులకు రూ.66 లక్షల 30 వేలు మొత్తంగా 37 పనులకు రూ.3 కోట్ల 73 లక్షల 43 వేలు మంజూరయ్యాయి. అయితే కాల్వల్లో పూడికతీత, కంప చెట్లు తొలగించడం, గ్రావెల్ తోలి కట్టలు బలపరచడం వంటి పనులు చేయకుండానే చేసినట్లుగా అప్పుడు సబ్‌డివిజన్‌లో పనిచేస్తున్న నలుగురు అధికారులు ఎం.బుక్, చెక్ మెజర్‌మెంట్లు చేశారు. అప్పట్లోనే 29 పనులకు సంబంధించి రూ.3 కోట్లు బిల్లులు చేసుకున్నారు. బిల్లులు జమ కాగానే ఓ అధికారి తన వాటాను సమీప బంధు వుల అకౌంట్‌కి సుమారు రూ.10 లక్షలకు పైగా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నట్లు సమాచారం. మరో అధికారి వేరే విధంగా నగదు పుచ్చుకున్నట్లు తెలుస్తుంది. మిగిలిన రూ.70 లక్షల బిల్లులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జమ చేయరేమోనని అధికారుల సూచనలతో కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలతో గత కొద్ది నెలల క్రితం ప్రస్తుతం పనిచేస్తున్న అధికారులు మినీ పోర్టల్ ద్వారా ఆ బిల్లులు జమచేయాల్సి వచ్చింది. జమ అయిన రూ.70 లక్షల్లో వాటా కోసం కాంట్రాక్టర్‌కు ఫోన్లు చేసి అప్పటి అధికారులు ఒత్తిళ్లు తెస్తున్నారని తెలిసింది. వైసీపీ నేతల ద్వారా కూడా ఆ కాంట్రాక్టర్‌కు ఫోన్లు చేసి ఒత్తిళ్లు తీసుకొచ్చినా సదరు కాంట్రాక్టర్ నగదు ఇచ్చేందుకు సుముఖంగా లేనట్లు తెలు స్తుంది. వైసీపీ హయాంలో పిడుగురాళ్ల సబ్‌డివిజన్‌లో పనిచేసి అప్పటి కాంట్రాక్టర్లకు సహకరించిన అధికారులు ఇప్పుడు దుగ్గిరాల, వినుకొండ, క్రోసూరు, గుంటూరు పరిధిలో పనిచేస్తున్నట్లు సమాచారం.


ఆకురాజుపల్లె మేజర్ కాల్వలో పెరిగిన గడ్డి (పాత చిత్రం)

తనిఖీ చేయనున్న విజిలెన్స్ అధికారులు?

వైసీపీ హయాంలో జరిగిన పనులు చేయకుండానే చేసినట్లుగా రికార్డుల్లో చూపించి బిల్లులు డ్రా చేసుకున్న వైనంపై విజిలెన్స్ తనిఖీలు చేయించే ఆలోచనలో ప్రస్తుత సాగునీటిశాఖకు చెందిన కొందరు అధ్యక్షులు ఉన్నట్లు తెలిసింది. కాల్వలపై వైసీపీ హయాంలో పనులు చేసిన దాఖలాలు లేవని పలువురు రైతులు చెప్తున్నారు. చేయని పనులకు బిల్లులు ఎలా డ్రా చేసుకుంటారంటున్నారు.

రసవత్తరంగా రాయభారం

కారంపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వీరారాధన ఉత్సవాల్లో రెండో రోజైన గురువారం రాయభారం రసవత్తరంగా సాగింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన వీరాచారవంతులు ఆనాటి ఆయుధాలకు గంగధార మడుగులో స్నానమాచరింపజేసి నూతన వస్త్రాలతో అలంకరించి పొంగళ్ల వండి నైవేద్యం సమర్పించారు. అనంతరం వీర్ల దేవాలయం నుంచి ప్రారం భమైన ఊరేగింపు చెన్నకేశవస్వామి ఆలయం, బ్రహ్మనాయుడు విగ్రహం, అంకాళమ్మ ఆలయం తదితర చోట్ల కత్తిసేవ చేసి పీఠాధిపతి ఇంటి వద్ద ప్రదర్శన నిర్వహించారు. ఆవేశంతో ఊగిపోతున్న వీరాచారవంతులకు పీఠాధిపతి తరుణ్ చెన్నకేశవ అయ్యవారు తీర్థమిచ్చి శాంతింపజేశారు. సాయం త్రం వీర్లదేవాలయంలోని మండపంలో పీఠాధిపతి ఆశీనులు కాగా వీర విద్యావంతులు రాయబారం ఘట్టాన్ని గానం చేశారు. మాచర్ల రాజులు అలరాజును రాయభారిగా గురజాలకు పంపడం, అది సహించని నాగమ్మ చర్లగుడిపాడు వద్ద అలరాజుపై విషప్రయోగం చేయించి హత మార్చడంపై పల్నాటి యుద్ధానికి శ్రీకారం చుట్టిన ఘటనను వీరవిద్యావంతులు కథాగానం చేశారు.


రాయభారం కథను గానం చేస్తున్న వీరా విద్యావంతులు

గ్రంథాలయ సందర్శన దిన చర్య కావాలి

డీఈవో చంద్రకళ

నరసరావుపేట టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ సందర్శన అనేది ప్రతిఒక్కరికీ ఓ దిన చర్య కావాలని డీఈవో ఎల్ చంద్రకళ తెలిపారు. నరసరావుపేటలోని శాఖా గ్రంథాలయంలో గురువారం జరిగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముంగింపు సభలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ప్రతిరోజు కొంత సమయాన్ని గ్రంథాలయానికి కేటాయించి నచ్చిన పుస్తకాన్ని చదవాలని సూచించారు. కథలు, చరిత్ర పుస్తకాలు చదవడం వల్ల పాఠ్యపుస్తకాలలో లేని కొన్ని ప్రశ్నలకు జవాబులు ఉంటాయని విద్యార్థులకు తెలిపారు. జిల్లా ఔషద నియంత్రణ అధికారి డీ సునీత మాట్లాడుతూ గ్రంథాలయాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

ప్రాధాన్యం ఇస్తేనే మద్దతు


ఆరబెట్టిన ధాన్యాన్ని బస్తాలకెత్తుతున్న రైతులు

- పలు మండలాల్లో ప్రారంభమైన ధాన్యం నూర్పిడులు
- కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో పౌరసరఫరాల శాఖ మీనమేషాలు
- అప్పుడే తక్కువ ధరకు ధాన్యం కొంటున్న దళారులు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికొస్తోంది. ధాన్యం నూర్పిడిలు జిల్లాలోని పలు మండలాల్లో ప్రారంభమయ్యాయి. గతేడాదితో పోలిస్తే ధాన్యం దిగుబడులు ఎకరాకు ఐదు బస్తాల వరకు తగ్గుతుండటంతో అన్నదాతలు ఆందోళనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లకు సంసిద్ధత ఎక్కడా కానరావడం లేదు. దళారీలు ధాన్యం ధర తగ్గించివేస్తున్నారు. ఈ ఏడాది కూడా మొక్కుబడిగానే ధాన్యం కొనుగోలుకు పౌరసఫరాల శాఖ ఏర్పాటు చేస్తోందని రైతులు విమర్శిస్తున్నారు.

పలు మండలాల్లో నూర్పిడులు ప్రారంభం

నకరికల్లు, రాజుపాలెం, పిడుగురాళ్ల, ఈపూరు మండలాల్లో వరి నూర్పిడిలు గత వారం రోజులుగా (మిగతా 6వ పేజీలో)

గణనీయంగా పెరిగిన వరి సాగు..

జిల్లాలో వరిసాగు గణనీయంగా పెరిగింది. ఇదే స్థాయిలో ధాన్యం కొనుగోలు లక్ష్యాలు నిర్దేశించాల్సి ఉంది. అయితే క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితులు కానరావడం లేదు. 100 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల శాఖ నిర్ణయించింది. జిల్లాలో వరి సాధారణ విస్తీర్ణం 96,498 ఎకరాలు కాగా 1,29,630 ఎకరాల్లో సాగైంది. గత ఏడాది కంటే 43,640 ఎకరాల్లో వరి సాగు పెరిగింది. ధాన్యం సగటు దిగుబడి 30 బస్తాలుగా వ్యవసాయ శాఖ అంచనా వేసింది. 2.91 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందనేది అంచనా. అయితే ప్రభుత్వం మాత్రం 40,000 టన్నులు మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది.

నిరర్థక ఖాతాల పునరుద్ధరణ

● ఏపీ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ సుభాష్



మాట్లాడుతున్న ఆర్ఎం పి.సుభాష్

క్రోసూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో డెఫ్ అకౌంట్ల(నిరర్థక ఖాతాలు) పునరుద్ధరణకు తక్షణ చర్యలు చేపడుతున్నట్లు బ్యాంక్ రీజినల్ మేనేజర్ పి.సుభాష్ వెల్లడించారు. గురువారం ఆయన దొడ్లేరులో విలేకరులతో మాట్లాడారు. ఆర్‌బీఐ మార్గ దర్శకత్వంలో తమ బ్యాంకులో పదేళ్ల నుంచి లావాదేవీలు జరపకుండా ఉన్న ఖాతాలను డెఫ్ అకౌంట్ల జాబితాలో చేర్చినట్లు తెలిపారు. వాటిని పునరుద్ధరించి.. ఖాతాల్లో పాత నిల్వలను ఉంచడమే కాక.. ఖాతాదారులకు జనసురక్ష పథకం కింద బీమా సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికే రీజియన్ పరిధిలో డెఫ్ అకౌంట్ల ఖాతాదారులందరికీ నోటీసులు ఇచ్చామని, బ్యాంకుకు వచ్చి ఖాతాలను పునరుద్ధరించుకుకోవాలని తెలిపారు. ఆ ఖాతాలకు సంబంధించి వ్యక్తులు లేకపోయినా, వేరే ప్రాంతంలో నివాసం ఉంటున్నా వారికి సంబంధించిన వ్యక్తులు వచ్చి ఖాతాలను పునరుద్ధరించుకోవచ్చని తెలియ జేశారు. దొడ్లేరు ఏపీ గ్రామీణ బ్యాంక్ పరిధిలో 1,818 డెఫ్ అకౌంట్లు ఉన్నాయని, ఈ ఖాతాల్లో రూ.22 లక్షలు నిల్వలు ఉన్నాయని తెలిపారు. వీరిలో వెయ్యి రూపాయలపైన డిపాజిట్లు ఉన్నవారు 368 మంది ఉన్నారని, వారి ఖాతాలో రూ.14 లక్షల వరకు ఉన్నాయని తెలిపారు. దొడ్లేరు బ్యాంక్ మేనేజర్ శివ శంకర్ నాయక్, సిబ్బంది ఉన్నారు.

ఇంటర్ పరీక్ష ఫీజు గడువు పొడిగింపు

సత్తెనపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ పరీక్షలకు ఫీజు చెల్లింపు గడువును ఇంటర్ బోర్డు పొడిగించింది. విద్యార్థులు రూ.2 వేలు ఆలస్య రుసుంతో ఈ నెల 25వ తేదీ వరకు ఫీజు చెల్లించాలని పేర్కొంది. పరీక్ష ఫీజు చెల్లింపు గడువును తదుపరి పొడిగించేది లేదని బోర్డు స్పష్టం చేసింది.

ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలపై శిక్షణ

ఏఎన్‌యూ, నవంబరు20(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ (సీఆర్‌టీ) ఇచ్చారు. మొదటి రోజు ప్రొఫెసర్ వైఆర్ హరగోపాల్‌రెడ్డి, ఆప్టిట్యూడ్, ప్రొఫెసర్ ఎల్.వేణుగోపాల్‌రెడ్డి, ప్రొఫెసర్ బాలమోహన్ దాస్ ఇంగ్లిష్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఇది పది రోజులపాటు జరుగుతుందని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎండి. తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ట్రీమ్ ప్యాంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ సీఈఓ శ్రీధర్ జలపాటి, బృందం ప్రారంభించారన్నారు. వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కంచర్ల గంగాధరరావు, రెక్టార్ ప్రొఫెసర్ రామినేని శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ జి.సింహాచలంకు ప్రిన్సిపాల్ సీహెచ్. లింగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు. వివిధ విభాగా అధిపతులు పాల్గొన్నారు.

దూరవిద్య పీజీ పరీక్ష ఫలితాలు విడుదల

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం ఈ ఏడాది జూలై, ఆగస్టులో నిర్వహించిన పీజీ పరీక్ష ల ఫలితాలను దూరవిద్య సంచాలకుడు ఆచార్య వెంకటేశ్వర్లు, పరీక్షల సమన్వయకర్త ఆచార్య రామచంద్రన్ గురువారం విడుదల చేశారు. విద్యార్థులు రీ-వాల్యుయేషన్‌కు పేపర్‌కు రూ.960 చొప్పున ఈ నెల 29వ తేదీలోగా ఫీజు చెల్లించాలని డీఆర్ జైనులాబ్దిన్ తెలిపారు. దరఖాస్తులను వచ్చే నెల 2వ తేదీలోగా దూరవిద్య పరీక్షల సమన్వయకర్తకు అందజేయాలని ఆయన సూచించారు. పరీక్ష ల ఫలితాలను సీడీఈ వెబ్‌సైట్‌లో పొదుపరిచినట్లు తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్లు కృష్ణవేణి, కోదండపాణి, సూపరింటెండెంట్ వెంకటప్పరెడ్డి, ఐసీటీ డివిజన్ డైరెక్టర్ ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



పరీక్ష ఫలితాలు విడుదల చేస్తున్న సంచాలకులు వెంకటేశ్వర్లు, సమన్వయకర్త రామచంద్రన్ తదితరులు

● ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈ ఏడాదిలో నిర్వహించిన ఎల్ఎల్‌బీ మొదటి, మూడో సెమిస్టర్ల రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్‌రావు గురువారం విడుదల చేశారు.

జనాభా తేలకుండా రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారు?

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

మంగళగిరి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఏ సామాజిక వర్గంలో ఎంత మంది జనాభా ఉన్నారో తెలియకుండా రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తారని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ప్రశ్నించారు. మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఎన్నికల వాగ్దానమైన 33 శాతం చట్టసభల్లో కానీ, 34 శాతం స్థానిక సంస్థల్లో కానీ రిజర్వేషన్లు అమలు జరపాలన్నా ముందుగా కులగణన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కేటాయించడం చెల్లదంటూ, మొత్తం రిజర్వేషన్లు 50 దాటాయనే కారణంతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం కొట్టేసిందన్నారు. దాంతోపాటు ఓబీసీ రిజర్వేషన్లకు ట్రిపుల్ టెస్ట్ పేరుతో మూడు షరతులు విధించిందన్నారు. ఆ మూడు షరతులను అధిగమించేలా ముఖ్యంగా 50 శాతం పరిమితిని ఎత్తివేసేలా కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో రాజ్యాంగ సవరణలను చేయించి, ప్రత్యేక చట్టం రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చట్టం దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు వర్తించేలా పెంచిన బీసీ రిజర్వేషన్లు చెల్లుబాటు అయ్యేలా, ఎలాంటి న్యాయ, రాజ్యాంగ పరమైన ఆటంకాలు రాకుండా రాజ్యాంగం షెడ్యూల్-9లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరించి చట్టబద్ధంగా అమలు జరపాలంటూ ఈ నెల 24న బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయనున్నామని చెప్పారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు

ఘనంగా నరెడ్కో క్యాపిటల్ జోన్ యాప్ లాంచింగ్

గుంటూరు కార్పొరేషన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): గుంటూరులో నరెడ్కో క్యాపిటల్ జోన్ యాప్‌ను ఘనంగా గురువారం లాంచ్ చేశారు. ఈ సందర్భంగా గుంటూరు ప్రెసిడెంట్ అంకారావు మాట్లాడుతూ.. ఈ యాప్ నిర్మాణదారులు, వెండర్లు మధ్య అనుసంధానకర్తగా పనిచేయనుందన్నారు. పరస్పరం సహకారం కమ్యూనికేషన్ మరింత బలపరిచేందుకు ఎంతగానో దోహదపడనుందని తెలిపారు. రాష్ట్ర నాయకులు మధుసూదన్ రెడ్డి, చుక్కపల్లి రమేష్, మామిడి సీతారామయ్య, జిల్లా కార్యదర్శి మాదాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీనాథ్, ట్రెజరర్ తిరు పతయ్య, యాప్ డెవలపర్ రైజింగ్ ఐటీ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు మొవ్వ శ్రీధర్, కె. రోమిత్, కమిటీ సభ్యులు, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.



యాప్ లాంచ్ చేస్తున్న నరెడ్కో క్యాపిటల్ జోన్ నాయకులు

పేకాడుతూ పట్టుబడిన వైసీపీ నేత

వినుకొండటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి) వినుకొండ పట్టణ శివారులోని ఓ లాడ్జిలో పేకాట ఆడుతున్న 11 మందిని పోలీసులు గురువారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు.. వైసీపీ చెందిన నేత పగడాల వెంకటరామిరెడ్డితో పాటు జిల్లా నలు మూలల నుంచీ వినుకొండను స్థావరంగా ఎంచుకుని పేకాట ఆడుతున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించారు. దాడిలో పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని సుమారు రూ.82,260 నగదు స్వాధీనం చేసుకున్నారు. పేకాటలో దొరికిన నేత ఎంపీపీ భర్త కావడం విశేషం. గతంలో వైసీపీని అడ్డుపెట్టుకుని.. రియల్ ఎస్టేట్‌లో ఆయన పెద్ద మొత్తం సంపాదించినట్లు పట్టణంలో చర్చించుకుంటున్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో ఏకంగా పట్టణ నడిబొడ్డున ఓ లాడ్జిలో పేకాట సాగించే వారని విమర్శలున్నాయి. పగలంతా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడితో కలిసిమెలసి తిరుగుతూ పార్టీలో పలుకుబడిని ఉపయోగించుకుని రాష్ట్ర, జిల్లా నలుమూలల నుంచి బడా వ్యాపారులను వినుకొండకు పిలిపించుకుని పేకాట ఆడుతూ, ఆడిస్తు ఉండేవారని వైసీపీ పార్టీలోని కొందరు చెబుతున్నారు. ఈ మేరకు.. కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పట్టణ సీఐ ప్రభాకర్ తెలిపారు.

ప్రా'ధాన్యం' ఇస్తేనే 'మద్దతు'!

(5వ పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో నగానికి పైగా నూర్పిడిలు పూర్తయినట్లు అన్నదాతలు తెలిపారు. ఒక్కొక్క మండలంలో ధాన్యం దిగుబడులు ఒక్కో రకంగా ఉన్నాయి. రాజుపాలెం మండలం నెమలిపురి ప్రాంతంలో 25 నుంచి 30 బస్తాలు దిగుబడి వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు. ఈపూరు మండలంలో 30 నుంచి 35 బస్తాలు, నకరికల్లు మండలం త్రిపురాపురం, నరసింగపాడు ప్రాంతాల్లో 35 బస్తాలకు ధాన్యం దిగుబడి అవుతున్నట్లు రైతులు తెలిపారు. అయితే రెండో పంట సాగుకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో రైతులు ధాన్యాన్ని పొలంలోనే విక్రయిస్తున్నారు. అంకుర్ రకం ధాన్యం బస్తా రూ.1,700, కేఎన్ఎం రకం ధాన్యం బస్తా రూ.1,500 వరకు ప్రైవేట్ వ్యాపారులు కొనుగోలు చేస్తున్నట్టు చెబుతున్నారు.

మద్దతు ధర దక్కదాయె

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో మీనమేషాలు లెక్కపెడుతోంది. పైన తెలిపిన ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు తక్షణవసరంగా ఉంది. ఈ దిశగా పౌరసరఫరాల శాఖ చర్యలు చేపట్టకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం క్వింటాల్ ధాన్యం ఏ గ్రేడ్‌కు రూ.2,389, సాధారణ రకం ధాన్యం క్వింటాల్ రూ.2,369గా మద్దతు ధర ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే రైతులు బస్తాకు 75 కిలోలు చొప్పున విక్రయిస్తున్నారు. అంటే 75 కిలోల బస్తాకు మద్దతు ధర రూ.1791.75గా ఉంది. ఈ ధర ప్రైవేట్ మార్కెట్‌లో లభించడం లేదు. దీంతో రైతులు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోసం ఎదురు చూస్తున్నారు. వ్యవసాయ అధికారులు సూచనలతో మండలాల వారీగా ధాన్యం దిగుబడులను అంచానా వేసి ఆ మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ దిశగా రైతులు ప్రయోజనాలను కాపాడేందుకు పౌరసరఫరాల శాఖ పెద్దపీట వేయాల్సి ఉంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం జరిగితే రైతులు నష్టపోతారు.

రైతు ఖాతా నుంచి రూ.12.42 లక్షలు మాయం

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): రైతు బ్యాంకు ఖాతాలో జమైన.. పంట రుణం రూ.12,42,011లను సైబర్ నేరగాళ్లు దఫాలుగా కాజేసిన ఘటన మండల పరిధిలోని పెదమద్దూరులో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పొదిల వెంకట్రాయుడు ఈ నెల 17న వైకుంఠపురంలోని యూనియన్ బ్యాంకులో పంట రుణం రూ.19,90,000 తీసుకున్నారు. బ్యాంక్‌లో ఉన్న రూ.7.48 లక్షల బాకీ తీర్చాడు. మిగిలిన సొమ్ము తన ఖాతాలో ఉంచుకుని.. 19న బ్యాంకుకు వెళ్లి చూసుకోగా.. అందులో నగదు మాయం అయినట్లు తెలుసుకున్నారు. మేనేజర్‌కు ఫిర్యాదు చేయడంతో.. బ్యాంకు అధికారులు వెంకట్రాయుడు ఖాతాను పరిశీలించి అందులో నగదు మూడు దఫాలుగా వేరే ఖాతాకు బదలీ అయినట్లు గుర్తించారు. తనకు తెలియకుండా నగదు బదలీ కావడం ఏమిటని ప్రశ్నించగా ఇది సైబర్ నేర గాళ్ల పని అయుంటుందని.. తెలిపారు. వారి సలహా మేర కు సైబర్ క్రైమ్ పోర్టల్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. తరువాత పూర్తి ఆధారాలతో అమరావతి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

డీసీసీబీ అక్రమాలపై చర్యలు?..

● కలెక్టరేట్‌కు చేరిన విచారణ నివేదిక

గుంటూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్‌లో జరిగిన అక్రమాలపై వేటుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే విచారణ నివేదిక పాలకవర్గంతో పాటు కలెక్టరేట్‌కు చేరినట్లు సమాచారం. దాంతో నేడో, రేపో భోక్తలపై చర్యలకు ఆదేశాలు జారీ అయ్యే అవకాశం ఉందని బ్యాంకు వర్గాలు తెలిపాయి. వైసీపీ హయాంలో జిల్లా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు శాఖల్లో రూ.కోట్లలో అక్రమాలు వెలుగుచూసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. మూడు వారాలుగా నాబార్డు అధికారులు విస్తృతంగా తనిఖీలు చేసి నివేదికలను అందజేశారు. జీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావు బాధ్యతలు తీసుకున్న అనతికాలంలోనే సీఈవోగా వ్యవహరిస్తున్న టీ కృష్ణవేణిని తప్పించి ఇన్‌చార్జిగా అజయ్‌కిశోర్‌ను నియమించారు. ఆయనను కూడా తప్పించి జీఎంగా వ్యవహరిస్తున్న వీవీఎస్ ఫణికుమార్‌ను ఇన్‌చార్జి సీఈవోగా నియమించారు. ఈ పరిణామాలు బ్యాంకు వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ క్రమంలో గురువారం బ్యాంకు కీలక అధికారులపై వేటు వేశారన్న ప్రచారం జోరందుకుంది. అయితే అటువంటిది లేదని, త్వరలోనే పూర్తి స్థాయిలో చర్యలుంటాయని మక్కెన స్పష్టం చేశారు.

54,998 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 51,202 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 54,998 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,210 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	11500	14300
334	10000	18200	**ఏసీ కామన్ వెరైటీ**		
నెంబరు. 5	11500	16000	334	10500	18000
273	---	---	నెంబరు. 5	12000	16500
341	10000	17500	341	11500	18000
4884	---	----	4884	11000	14600
సూపర్ 10	----	---	సూపర్ 10	---	---
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	10000	16000	తేజ	11000	16000
షార్క్-1	----	---	బ్యాడిగి	10000	18500
బ్యాడిగి	11000	18000	దేవనూరు డీలక్స్	10500	17700
దేవనూరు డీలక్స్	11000	17500	తాలుకాయలు	5000	9000

విద్యుదాఘాతంతో వృద్ధుడు సజీవ దహనం

పొన్నూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): నిడుబ్రోలులో విద్యుదాఘాతం వల్ల ఏర్పడిన మంటల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. ఈ ఘటన గురువారం వెలుగు చూసింది. అర్బన్ పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని నిడుబ్రోలు 14వ వార్డులో పులిపాటి నాగయ్య (72) భార్య జయమ్మతో కలిసి నివసిస్తున్నాడు. బుధవారం రాత్రి విద్యుదాఘాతంతో నాగయ్య గృహం దగ్ధమైంది. నాగయ్య సంఘటనా స్థలంలోనే ఖాళీ బూడిద అయ్యాడు. ప్రమాద సమయంలో మృతుడి భార్య జయమ్మ బయటకు రావడంతో ప్రమాదం నుంచి తప్పించుకుంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ శాఖ అధికారులు కూడా విచారణ చేస్తున్నారు.

భవన నిర్మాణ కార్మికుడి మృతి

క్రోసూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురైన భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోని అనంతవరంలో గురువారం జరిగింది. గ్రామానికి చెందిన టాపీ కార్మికుడు ఉసిరి కాయల నరసింహారావు(54) పని ప్రదేశంలో భవనంపై వేలాడుతున్న విద్యుత్ వైరు తగిలి అక్కడికక్కడే మరణించినట్లు స్థానికులు తెలిపారు. గృహాల మీదుగా ప్రమాదకరంగా 11 కేవీ వైరు ఉందని, దానిని తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉండగా గతంలోనే ఒక కుమారుడు మరణించాడని కుటుంబ సభ్యులు తెలియ జేశారు. ఎలక్ట్రికల్ అధికారులు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ పవీ రవిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తక్కువ ధరకు బంగారమని..రూ.9లక్షలు టోకరా

నరసరావుపేట లీగల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): బంగారాన్ని తక్కువ ధరకు ఇస్తామని నమ్మబలికి రూ.9 లక్షలు టోకరా వేసిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గుర్తుతెలియని కొందరు పట్టణంలోని సాయినగర్‌కు చెందిన మణికంఠకు తమ వద్ద బంగారం ఉందని, దానిని చౌకగా విక్రయిస్తామని నమ్మబలికారు. దీనికి సాక్ష్యంగా కొంత నిజమైన బంగారాన్ని కడ్డీల రూపంలో బాధితుడికి అందజేశారు. దీంతో మణికంఠ తన తాత కృష్ణమూర్తికి విషయం తెలిపి మూడు కేజీల బంగారం కొనుగోలు చేసేందుకు.. రూ.9 లక్షలతో.. బెంగుళూరు వెళ్లారు. ఆ నగదుతో మూడు కేజీల బంగారాన్ని కొనుగోలు చేసి.. నరసరావుపేట వచ్చారు. అనంతరం సదరు బంగారాన్ని తనిఖీ చేయగా.. అది నకిలీదని తేలింది. దీంతో బాధితులు రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు.. వ్యక్తి మృతి

కారంపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): బైకును ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని పేటసన్నిగండ్ల శివారులో ప్రధాన రహదారిపై గురువారం చోటుచేసుకుంది. పేటసన్నిగండ్లకు చెందిన సురుగుల శివయ్య (29) కారంపూడిలో జరుగుతున్న వీరారాధన ఉత్సవాలను తిలకించేందుకు బైకుపై వస్తున్నాడు. మార్గ మధ్యంలోని కుడి కాలువ లింగంగుంట్ల బాడువ సమీపంలోకి రాగానే మాచర్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బైకును ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలపాలైన శివయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ వాసు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గురజాల పట్టణ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య పద్మ, కుమార్తె, కుమారుడు ఉన్నారు.



బైకును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

నిత్యాన్నదాన పథకానికి రూ.1,00,116 విరాళం

కోటప్పకొండ (నరసరావుపేట రూరల్), నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116 విరాళం భక్తులు గురువారం ఆలయ అధికారులకు అందజేశారు. టీడీపీ కట్టుబడివారి పాలెం అధ్యక్షుడు చెన్నంశెట్టి ఏడుకొండలు విరాళమిచ్చారు.



విరాళం అందజేస్తున్న దాతలు

ప్రజా గొంతుకై.. పరిష్కారమై!

(5వ పేజీ తరువాయి)

లభించింది. సిమెంట్ రోడ్లను చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు శుక్రవారం ప్రారం భించనున్నారు. ఇందుకు మునిసిపాల్టీ ఏర్పాట్లు చేసింది.

ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఆంధ్రజ్యోతి సరికొత్త ఒరవడికి శ్రీకారం చుట్టింది. అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా.. అని సమస్యలను ప్రజా ప్రతినిధులు.. అధికారులకు నివేదించేందుకు ఆంధ్రజ్యోతి ప్రజల గొంతుకైంది. అధికారులు, ప్రజాప్రతినిధులను ప్రజల వద్దకే తీసుకువెళ్లి సమస్యలు చెప్పుకునే అవకాశం కల్పించింది. వినుకొండ మునిసిపాల్టీలోని 23, 31 వార్డుల్లో ఆంధ్రజ్యోతి అక్షరం అండగా.. పరిష్కారమే అజెండా.. కార్యక్రమాన్ని నిర్వహించింది. ఆంధ్రజ్యోతి వేదికగా ప్రజలు సమస్యలపై గళం వినిపించారు. గాయత్రినగర్.. కొట్నాల్ప వీధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలు అర్జీల రూపం తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి జీవీ ఆంజనేయులు నడుంకట్టారు. అయా కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు. రూ.63.60 లక్షల వయ్యంతో సీసీ రోడ్లు.. మురుగు కాల్వలను నిర్మించారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	117, 124, 136
చికెన్ విత్ స్కిన్(కిలో)	222.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	232.00

ఐదు వందల గృహాలు రద్దు

సత్తెనపల్లి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి పట్టణవాసులకు కంకణాలపల్లి పంచాయతీ పరిధిలోని లేఅవుట్‌లో 200 గృహాలు, పాకాలపాడు లేఅవుట్‌లో 302 మందికి ఇళ్లస్థలాలు, గృహాలు గత ప్రభుత్వం మంజూరుచేసింది. లేఅవుట్‌లలో గృహాల నిర్మాణానికి లబ్ధిదారులు గత ప్రభుత్వ హయాంలోనే విముఖత చూపారు. ఆ లేవుట్‌లలో గృహ నిర్మాణాలు సాధ్యం కాదని వారు హౌసింగ్ అధికారులకు తేల్చిచెప్పారు. ఇటువంటి ప్లాట్లలో ఇళ్ళు నిర్మిస్తే ఉండలేమని, గృహ నిర్మాణాలకు ఆ రెండు లేఅవుట్‌ల స్థలాలు పనికిరావని వారు చెప్పటంతో అధికారంలోకి వచ్చిన కూటమిప్రభుత్వం 502 గృహాలను లబ్ధిదారులు నిర్మాణం చేపట్టకపోవటంతో రద్దు చేశారు. రద్దుచేసిన ప్లాట్ల స్థానంలో మరో చోట ఇళ్ళస్థలాలు మంజూరుచేయాలని లబ్ధిదారులు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు కూడా విన్నవించుకున్నారు.

ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు 2,408 దరఖాస్తులు

● డిసెంబరు 7న పరీక్ష: డీవైఈవో ఏసుబాబు

రెంటచింతల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): చదువుల్లో ప్రతిభ చూపుతున్న పేద విద్యార్థులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్ షిప్(ఎన్‌ఎంఎంఎస్) పరీక్షను డిసెంబరు 7న నిర్వహించనున్నట్లు రెంటచింతల-1 ఎంఈవో, ఇన్‌చార్జి సత్తెనపల్లి డీవైఈవో ఏసుబాబు చెప్పారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదివేవారు 2,408మంది పరీక్షకు దరఖాస్తు చేశారని తెలిపారు. ఎంపికైన వారికి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగేళ్ల పాటు రూ.48వేలు అందజేస్తారన్నారు. సమావేశంలో ఎంఈవో-2 శివనాగేశ్వరరావు, మంగయ్య, సుమతిగ్రేస్, లింగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఆవులను రోడ్లపైకి వదిలితే బందెల దొడ్డికే..

● మున్సిపల్ కమిషనర్ వేణుబాబు

మాచర్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆవుల యజమానులు తమ ఆవులను రోడ్లపైకి వదిలితే వాటిని బందెల దొడ్డికి తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ, పురపాలక సంఘ పరిధిలోని ముఖ్య కూడళ్లలో, ప్రధానరహదారుల్లో ఆవులు విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నాయన్నారు. యజమానులు తమ ఆవులను ఇంటివద్దనే కట్టేసుకోవాలని సూచించారు. వీధుల్లోకి వదిలితే రూ.5వేల వరకు జరిమానా విధించి ఆవులను సుదూర ప్రాంతాల్లోని గోశాలకు తరలిస్తామన్నారు.

నేషనల్ ఫార్మసీ వీక్

గురజాలటౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వాగ్దేవి ఫార్మసీ కళాశాలలో గురువారం నేషనల్ ఫార్మసీ వీక్ సందర్భంగా విద్యార్థులకు సెమినార్, ప్రజంటేషన్, క్రీడా పోటీలు జరిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ ఉల్లి సుబ్బారావు వ్యాక్సిన్ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుల నిమిత్తం రైల్వే గేటు మూసివేత

పెదకూరపాడు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల నిమిత్తం రెండ్రోజులపాటు పెదకూరపాడు రైల్వే గేటును మూసివేస్తున్నట్టు తహసీల్దార్ ధనలక్ష్మి గురువారం తెలిపారు. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

వీఆర్‌ఏల నిరసన

తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్‌ఏలు గురువారం నిరసన చేపట్టారు. ఎనిమిదేళ్లుగా జీతాలు పెంచలేదని, తమతో అధికంగా పనులు చేయిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంలో మండలంలోని వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ బకాయిలు చెల్లించాలి

క్రోసూరు: ఉపాధి హామి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ 88 తాళ్ళూరుకు చెందిన కార్మికులు గురువారం ఎంపీడీవో రవి కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో బి.రమాదేవి, ఎం ఆదిలక్ష్మి, కె.సీతారావమ్మ, టి.శ్రీలక్ష్మి, నల్లగొర్ల వెంకాయమ్మ, కౌలు రైతు సంఘం నాయకులు తిమ్మిశెట్టి హనుమంతరావు తదితరులు ఉన్నారు.

నెమలిపురి శివాలయంలో దీపోత్సవం

పిడుగురాళ్ల: పెదనెమలిపురిలోని శ్రీ సర్వమంగళాదేవి సమేత నీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో కార్తికమాసం ముగింపు సందర్భంగా గురువారం రాత్రి దీపోత్సవం వైభవంగా జరిగింది. నెమలిపురి, దేవరంపాడు, కొండమోడు, పిడుగురాళ్ల, కోటనెమలిపురి గ్రామాల మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు బీఎల్‌వో విధులను తొలగించాలి

దాచేపల్లి: అంగన్‌వాడీ కార్యకర్తలను బీఎల్‌వోల డ్యూటీల నుంచి తొలగించాలని కోరుతూ గురువారం తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, నగర పంచాయతీ కమిషనర్ వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పలు రకాల యాప్‌లతో పని ఒత్తిడికి గురవుతున్నారన్నారు. అదనపు డ్యూటీలు చేయకుండా ప్రభుత్వం జీవో ఇచ్చినా దొడ్డిదారిన ఎలక్షన్ డ్యూటీలు చేయించటం ఏంటని ప్రశ్నించారు.

ఆటో బోల్తా.. నలుగురు విద్యార్థులకు గాయాలు

మాచర్ల: వీధి కుక్కలు ఎదురుగా రావడంతో ఆటో అదుపు తప్పి బోల్తాపడిన సంఘటన మాచర్లలో గురువారం జరిగింది. రాయవరం జంక్షన్‌లో స్కూల్ విద్యార్థులు ఆటోలో వస్తుండగా జీవీ గ్రాండ్ సమీపంలో ఎదురుగా రెండు వీధి కుక్కలు అడ్డుగా వచ్చాయి. డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ఆటో బోల్తాపడింది. ఈ సంఘటనలో తంగిరాల అభిరాంకుమార్‌రెడ్డి, ధనవత్ రాకేష్, ఇస్లావత్ అరవింద్‌నాయక్, మేరాజ్యోతి నితిన్‌లకు గాయాలయ్యాయి. వీరిని ప్రభుత్వవైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు కేసు దర్యాప్తుచేస్తున్నారు.

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

మాచర్ల రూరల్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) మండల నూతన కార్యవర్గం ఎన్నిక గురువారం పట్టణంలోని ఆర్‌సీఎం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. అధ్యక్షుడిగా కె.కృష్ణార్జినాయక్, ప్రధానకార్యదర్శిగా బోస్, ఉపాధ్యక్షులుగా పున్నబాబు, ఆశయ్య, ప్రకాశ్, కార్యదర్శులుగా శ్రీనివాసరావు, సాయికుమార్, జి.శ్రీనివాసరావు, గోపి ఎన్నికయ్యారు. మహిళా ఉపాధ్యక్షురాలిగా టి.పిచ్చమ్మ, కార్యదర్శిగా భాగ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మక్కెన శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు ఉస్మాన్, గాదె రామకృష్ణారావు, శివానందకుమార్, బసవలింగరావు, రవికుమార్, కృష్ణారావు, శ్రీనివాసరావు, దాసు, రమేశ్‌బాబు, వెంకి, పిచ్చయ్య, రామానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సేవా గుణాలే జన్మకు సార్థకత...

దాన, త్యాగ, సేవాగుణాలతో జన్మకు సార్థకత చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి అన్నారు. కార్తికమాసం గురువారం పట్టణంలోని రామాలయంలో నడకబృందం సభ్యులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రారెడ్డి పేదలు, భక్తులకు అన్నం వడ్డించారు. కార్యక్రమంలో భవనారి కోటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, తిరుపతయ్య, రామ్మూర్తి, వెంగళరెడ్డి, కోటిరెడ్డి, కాసులు, బ్రహ్మారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అన్నసంతర్పణ

రెంటచింతల: సత్రశాలలోని శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో కార్తికమాసం సందర్భంగా 30రోజుల పాటు 52వేల మందికి అన్నదానం చేసినట్లు ఎండోమెంట్ ఈవో గాదే రామిరెడ్డి, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ శివయ్య చెప్పారు. చివరి రోజు గురువారం అన్నదాతలను, పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు.

రెంటచింతలలో సినిమా షూటింగ్ సందడి

రెంటచింతలలోని సెయింట్ జోసఫ్ హైస్కూల్లో గురువారం సినిమా షూటింగ్ జరిగింది. పలు సన్నివేశాలను చిత్రించారు. హీరో రోహిత్ వర్మ, హీరోయిన్ రియా సుమన్, డైరక్టర్ చందా గోవిందరెడ్డి నేతృత్వంలో సినీతారలు సందడి చేశారు.

ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగు

● శాసనసభ్యుడు బ్రహ్మానందరెడ్డి

కారంపూడి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయంతో సాగు బాగుంటుందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాకానివారిపాలెంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కోదాటి వరప్రసాద్‌రావు, డాక్టర్ సరళాదేవిలకు చెందిన పండ్ల తోటలను ఆయన పరిశీలించారు. ప్రకృతి సేద్యంలో వారు అవలంబిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ ఈ సేద్యం వైపు మరలినప్పుడు అధిక దిగుబడులు సాధ్యమవుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్, బొల్నేడి శ్రీనివాసరావు, మునుగోటి సత్యం, కోదాటి ప్రభాకర్, సీతయ్య, కందిమళ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

సమస్యలపై నిర్లక్ష్యం తగదు

వెల్దుర్తి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, అధికారుల స్థాయిలోనే సమస్యలు పరిష్కారం కావాలని సూచించారు. వివిధ సమస్యలపై 35 అర్జీలు అందాయి.

కార్యకర్తలను కాపాడుకుంటా

రెంటచింతల, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): టీడీపీ క్షేత్రాస్థాయి నుంచి బలపడేలా పార్టీ శ్రేణులు ఐక్యంగా కృషిచేయాలని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. గత ఐదేళ్లు ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొన్న పార్టీ నేతలను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. రెంటాల గ్రామానికి చెందిన టీడీపీ నేతలు గురువారం ఎమ్మెల్యేని కలిశారు. గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో సౌకర్యాల లేవని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. పాఠశాల సమస్యను మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఎమ్మెల్యేను కలిసినవారిలో రైతు విభాగం మాజీ అధ్యక్షుడు చేర్రెడ్డి కృష్ణారెడ్డి, పేరం సీతమ్మ, గొంటు శంకిరెడ్డి, రామలక్ష్మి, పాపయ్య, వసంతపురం బ్రహ్మాం, ప్రదీప్‌రెడ్డి తదితరులున్నారు.

మరకత లింగ చంద్రమౌళీశ్వరునికి లక్ష బిల్వార్చన


నరసింగపాడులో మరకత లింగ చంద్రమౌళీశ్వరునికి అన్నాభిషేకం, అన్నపూర్ణదేవిగా గంగా అన్నపూర్ణదేవి


మరకత లింగ చంద్రమౌళీశ్వరునికి వెండి నాగాభరణాన్ని అందజేస్తున్న తిరువీధుల శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు

ప్రత్యేక అలంకరణలో దర్శనమిస్తున్న కండ్లకుంటలో ఇష్ట కామేశ్వర స్వామి



నకరికల్లు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): నరసింగపాడులో ఉన్న గంగా అన్నపూర్ణ సమేత మరకత లింగ చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో కార్తికఅమావాస్యను పురస్కరించుకొని గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివార్లకు విశేషాభిషేకాలు చేశారు. మరకతలింగ చంద్రమౌళీశ్వరునికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. అనంతరం అన్నాభిషేకం చేశారు. రుద్రహోమం, చండీహోమం, సుందరకాండ హోమం నిర్వహించారు. అమ్మవారికి మహిళలు కుంకుమార్చనలు చేశారు. స్వామివారికి లక్ష బిల్వార్చన చేసి భక్తులకు విశ్వరూప దర్శనం కల్పించారు. అనంతరం లక్షదీపార్చన చేశారు. ఆలయ ధర్మకర్త పమిడిమర్రి శ్రీనివాసశర్మ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కన్నుల పండువగా తెప్పోత్సవం

నరసింగపాడులో ఉన్న అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి దేవాలయంలోని కోనేరులో అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి తెప్పోత్సవం గురువారం రాత్రి కన్నుల పండువగా జరిగింది. 53వ లక్ష బిల్వార్చన ఉత్సవాల్లో భాగంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. స్వామి వారికి లక్ష బిల్వార్చన, అన్నాభిషేకం చేశారు. కార్తికమాసం చివరిరోజు నరసింగపాడు ప్రాంగణమంతా శివనామ స్మరణతో మారుమోగింది. కోనేరులో విహరిస్తున్న అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామిని చూసేందుకు భక్తులు పోటీ పడ్డారు.

వెండి నాగాభరణం బహూకరణ

నరసింగపాడులో గంగా అన్నపూర్ణ సమేత మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి దేవాలయంలో మరకతలింగ చంద్రమౌళీశ్వరునికి గురువారం 4.5 కిలోల వెండి నాగభరణాన్ని తిరువీధుల శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు, కుటుంబసభ్యులు కలసి అందజేశారు. రూ.7.5లక్షలు విలువైన నాగాభరణాన్ని ఆలయ ధర్మకర్త పమిడిమర్రు శ్రీనివాసశర్మకు అందజేశారు.

వైభవంగా ఇష్టకామేశ్వరునికి కార్తికమాస పూజలు

నకరికల్లు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కండ్లకుంటలో ఉన్న గంగాపార్వతి సమేత ఇష్ట కామేశ్వరస్వామి దేవాలయంలో గురువారం కార్తికపూజలను నిర్వహించారు. విశేష పూజా కార్యక్రమాలు, అభిషేకాలు చేశారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించారు. స్వామి వారి విశ్వరూప సందర్శనతో భక్తులు పులకించారు. అనంతరం కార్తిక వన సమారాధనలో భాగంగా రావెల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ రావెల సాయినవీన్‌కుమార్, రావెల లింగయ్యలు అన్నదాన కార్యక్రమాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. కండ్లకుంటలోని గంగాపార్వతి సమేత ఇష్ట కామేశ్వర స్వామి దేవాలయంలో టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోడెల శివరామ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఉచిత శిక్షణ

పిడుగురాళ్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 30వ తేదీ వరకు ఉచిత శిక్షణ, ఉద్యోగ అవకాశాలను కల్పించనున్నట్లు స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ పి.శ్రీకాంత్ తెలిపారు. పిడుగురాళ్ల పరిసర ప్రాంతాలకు చెందిన యువతీ యువకులు 10వ తరగతి పైన చదువుకున్న వారందరూ 40 ఏళ్ల లోపు వయసుగల వారికి ఫీల్డ్ టెక్నీషియన్ అండ్ కంప్యూటర్, ఎంఎస్ ఆఫీస్‌లో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. వివరాలకు 9492158153, 9347985502లో సంప్రదించాలన్నారు.

పరపతి సంఘాల అభివృద్ధికి కృషి చేయండి

అమరావతి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) పరపతి సంఘాల అభివృద్ధికి చైర్‌పర్సన్‌లు, సిఈవోలు కృషి చేయాలని డీసీవో నాగరాజు అన్నారు. గురువారం స్థానిక జీడీసీసీ బ్యాంక్ వద్ద జరిగిన 72వ అఖిలభారత సహకార వారోత్సవాలలో సహకార జండాను నాగరాజు ఆవిష్కరించి మాట్లాడుతూ, నరుకుళ్లపాడు పీఏసీఎస్‌లా మిగిలిన సంఘాలుకూడా పరపతి, పరపతేతర వ్యాపారాలు చేసి రైతులకు ఉపయోగపడేలా సాయిల్ టెస్ట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డీసీఏవో నాగ శ్రీనివాస్, క్రిబ్కో మేనేజరు సుబ్రమణ్యం, ఏజీఎం సుబ్బారావు, పెదమద్దూరు పీఏసీయస్ చైర్‌పర్సన్ భావన సూర్యనారాయణ, జీడీసీసీ బ్యాంక్ మేనేజరు సుధీర్, నరుకుళ్లపాడు పీఏసీయస్ కార్యదర్శి వెంకటేశ్వరరావు, వివిధ సంఘాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. అనంతరం పెద్దింటమ్మ ఆలయం వద్ద వనసమారాధన నిర్వహించారు.


జెండాను ఆవిష్కరిస్తున్న పీఏసీయస్ చైర్‌పర్సన్ భావన సూర్యనారాయణ

సొంతింటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలి

పిడుగురాళ్ల, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో సొంత స్థలం వుండి ఇల్లులేని పేదలెవరైనా సొంతింటి కల నెరవేర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని గృహనిర్మాణశాఖ అధికారులు తెలిపారు. సొంత స్థలం, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, స్థలం డాక్యుమెంట్లు కలవారు ఈ నెల 30వ తేదీలోపు ఆయా సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. పీఎంఏవై ద్వారా లబ్ధిదారులకు రూ.లక్షా 80వేలు మంజూరు చేస్తుందన్నారు.

తల్లిదండ్రులను మరువకూడదు: ఎస్‌ఐ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎస్‌ఐ అనంతకృష్ణ

మాచర్ల, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులను, జన్మించిన ఊరును, చదువుకున్న పాఠశాలను మరువకూడదని పట్టణ ఎస్‌ఐ అనంతకృష్ణ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్లోగల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మండలంలోని కొత్తపల్లికి చెందిన అల్లం రామిరెడ్డి కుమారుడు కోటిరెడ్డి నిర్వహించిన నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పేదలకు దుప్పట్లు అందించి ఆమె మాట్లాడా రు. పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రా వాలన్నారు. కార్యక్రమంలో ఓరుగంటి చెన్నకేశవరావు, అల్లం వెంకటేశ్వరరెడ్డి, సీహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

ల్యాబ్‌కు నకిలీ పురుగుమందుల శాంపిల్స్

గురజాలటౌన్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టిముక్కలలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన నకిలీ పురుగుమందులను గురజాల పోలీసులు ఇటీవల దాడులు జరిపి సీజ్ చేశారు. ఈ మేరకు గురువారం పోలీస్ స్టేషన్లో ఉన్న పురుగుమందుల శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపినట్లు ఏవో పుల్లారెడ్డి తెలిపారు. ఇవి ఎక్కడి నుంచి వచ్చాయి.. అనే కోణంలో దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

గురజాలటౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గురజాల, జంగమహేశ్వరపురం సబ్‌స్టేషన్ల పరిధిలో శుక్రవారం బ్రేకర్ ఎరెక్షన్ వర్క్ కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రసాద్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

అచ్చంపేటలో బీఎల్‌వోలతో సమావేశం

అచ్చంపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన అచ్చంపేటలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బూత్ లెవల్ అధికారులతో డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే జానీ బాషా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు అందించారు. ఈ సమావేశానికి మండలంలో 61 మంది బూత్ లెవల్ అధికారులు ఉండగా 52 మంది హాజరయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ జానీ బాషాతో పాటు ఆర్‌ఐ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

● ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

దుర్గి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలను ఉపయోగించుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని ఎంపీడీవో సుగుణ అన్నారు. గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శెట్టిపల్లి యలమంద, ఎంఈవో బెంజిమెన్, గ్రంథాలయ అధికారి వేణుగోపి, యేచూరి రమేష్‌బాబు, జీసీహెచ్ అనంతరామయ్య, యెనుముల ఏడుకొండలు, లక్ష్మీనారాయణ, యర్రం ఏడుకొండలు, నాగేశ్వరరావు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

● నకరికల్లు: గ్రంథాలయాలు విజ్ఞాన దేవాలయాలని గ్రంథాలయ అధికారి పాశం నారాయణరెడ్డి అన్నారు. నకరికల్లు జెడ్పీ హైస్కూల్ ఆవరణలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విజేతలకు హెచ్‌ఎం జాలాది శ్రీనివాసరావు బహుమతులను అందజేశారు.

● రాజుపాలెం: రాజుపాలెం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ముఖ్య అతిథిగా తహసీల్దార్ సరోజ హాజరయ్యారు. విజేతలైన విద్యార్థులకు తహసీల్దార్ బహుమతులను అందజేశారు. కార్యకమంలో ఎంఈవో నరసింహరావు, ఉపాధ్యాయులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

● బెల్లంకొండ: గ్రంథాలయాలు విద్యా నిలయాలని ఎంఈవో రాజకుమారి పేర్కొన్నారు. గురువారం బెల్లంకొండ గ్రంథాలయంలో ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో-2 బాలసుందరరావు, గ్రంథాలయ అధికారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు: విద్యార్థులు పోటీతత్వాన్ని కలిగి ఉండాలని సర్పంచ్ గుడిపూడి రాజు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పెదకూరపాడు గ్రంథాలయంలో గురువారం వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను సర్పంచ్ రాజు, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కాకాణి వెంకటరమణ అందించారు.

● అమరావతి: స్థానిక శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ఎంపీపీ యం.హనుమంతరావు, ఎంపీడీవో పార్వతీ, గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు చేకూరి జాజిబాబు ముఖ్యఅతిథులుగా పాల్గొని వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ అధికారిణి వెంకాయమ్మను సన్మానించారు.

● దాచేపల్లి: స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయాలు చేసిన సేవ వెలకట్టలేనిదని పలువురు వక్తలు అన్నారు. గురువారం దాచేపల్లిలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్, కుందుళ్ళు, పరుగు పందెం నిర్వహించారు. కార్యక్రమానికి గ్రంథాలయ అధికారి శివపార్వతి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా దాచేపల్లి జెడ్పీహెచ్‌ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ సాంబయ్య పాల్గొన్నారు. కార్యక్రమంలో కోసూరి రవికుమార్, హెచ్‌ఎంలు శ్రీదేవి, మోజెస్, ఆర్ వెంకటేశ్వర్లు, తగరం ఆనంద్‌కుమార్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

● మాచవరం: గత వారం రోజులుగా నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారంతో ముగిశాయి. విద్యార్థులకు గ్రంథాలయ ప్రాధాన్యత గురించి వివరిస్తూ పలు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ అధికారులు సుజాత, విజయిబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమం గురువారం జరిగింది. పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్కమూడి జార్జి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శాఖమూరి సురేష్‌లు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలంటే చిన్నతనం నుండే పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రాజశేఖర్, హెచ్‌ఎం ఆల్ఫ్రెడ్, రక్కూ నాయక్, గుండాల ఆనంద్, బిజిలి వెంకట్రావు పాల్గొన్నారు.

● రెంటచింతల: సమాజంలోని ప్రతి వ్యక్తి అభివృద్ధి, వికాసంలోను పుస్తకాల ప్రభావం ఉంటుందని టీడీపీ సీనియర్ నేత గొంటు సుమంత్‌రెడ్డి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన చిన్నారులకు బహుమతి ప్రదానం చేశారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఆర్.రాజకిషోర్, విద్యావేత్త ఎస్.శ్రీనివాసరావు, బీజేపీ నేత ఇగుటూరి రాజశేఖరరెడ్డి, ఎంఎస్‌పీ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు, పద్మలత, మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బెల్లంకొండ: బహుమతులు అందజేస్తున్న ఎంఈవో రాజ కుమారి


దుర్గి: మాట్లాడుతున్న ఎంపీడీవో సుగుణ

బంగారం మాయమైన రైతుల సమస్యకు పరిష్కారం


రైతులకు చెక్కులు అందజేస్తున్న బ్యాంక్ అధికారులు

క్రోసూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): దొడ్లేరు ఏపీ గ్రామీణబ్యాంక్ అప్పటి చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్ నాగార్జున చేతివాటం కారణంగా బంగారం మాయమైన ఖాతాదారులందరికీ అధికారులు నష్ట పరిహారాన్ని చెల్లించారు. చివరి విడతగా 104మంది రైతులకు గురువారం పరిహారం చెక్కులను బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.సుభాష్, మేనేజర్ శివశంకర్‌నాయక్ అందజేశారు. మొత్తం 505మంది ఖాతాదారుల బంగారం మాయమవ్వగా గతంలో 401మంది ఖాతాదారులను గుర్తించి వారికి గ్రాముకు రూ 6,700 చొప్పున రూ.2.50కోట్ల పరిహారాన్ని గతంలోనే చెల్లించామన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు కొమెరపూడి హైస్కూల్ విద్యార్థులు


జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం విజయ

సత్తెనపల్లి రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొమెరపూడి జెడ్పీ హైస్కూల్ విద్యార్థినిలు అండర్-19 బేస్‌బాల్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హైస్కూల్ హెచ్‌ఎం విజయ గురువారం తెలిపారు. ఈనెల 15 నుంచి 17వ తేదీ వరకు కడప జిల్లా రైల్వే కోడూరు గవర్నమెంట్ జూనియర్ కళాశాల జరిగిన అండర్-19 బేస్‌బాల్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరుపున పాఠశాలకు చెందిన మదీహ, ధనలక్ష్మిలు పాల్గొన్నారని హెచ్‌ఎం తెలిపారు. జట్టు రెండవ స్థానంలో నిలబడటంతో వీరిద్దరు మంచి ప్రతిభ కనబరిచారని, దీంతో వీరిని రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపిక చేశారన్నారు. వీరు 2026 జనవరిలో ఢిల్లీలో జరిగే అండర్-19 బేస్‌బాల్ జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు. మదీనా, ధనలక్ష్మిలను, వీరికి శిక్షణ ఇచ్చిన పీఈటీ ఎం సుబ్బారావును ఆమెతోపాటు ఎస్‌ఎంసీ చైర్మన్ జానీ బాషా, సంగం పాల కేంద్రం ప్రెసిడెంట్ యర్ర వెంకటేశ్వరరావు, శంకర్ అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఫణిదం హైస్కూల్ విద్యార్థులు


రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం పద్మలత

సత్తెనపల్లి రూరల్, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఫణిదం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు స్కూల్ గేమ్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్టు హెచ్‌ఎం అడప పద్మలత గురువారం తెలిపారు. ఈనెల 19వ తేదీ మేడికొండూరు మండలం కొర్రపాడు హైస్కూల్‌లో జరిగిన బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపికల్లో అండర్-14 విభాగంలో కే గుణశేఖర్, అండర్-17 విభాగంలో ఎం మహిధర్‌లు జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. నవంబరు 3వ తేదీన వెనిగండ్లలో జరిగిన అండర్-17 రగ్బీ జిల్లా జట్ల ఎంపికల్లో ఆర్ వెంకటేష్, నవంబరు 10న నందిగామ హైస్కూల్‌లో జరిగిన అండర్-19 హాకీ జిల్లాజట్ల ఎంపికల్లో షేక్ రియాజ్, ఎం నీరజ్‌లు జిల్లా జట్లకు ఎంపికయ్యారన్నారు. ఈనెలలో విశాఖపట్నం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో జరిగే 69వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో వీరు జిల్లాజట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని పీఈటీ లాకు పిచ్చయ్య తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పలువురు అభినందించారు.

అంతర్ జిల్లాల బేస్‌బాల్ పోటీలకు ముఖేశ్

క్రోసూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): అంతర్ జిల్లాల అండర్-14 బేస్ బాల్ పోటీలకు క్రోసూరు హైస్కూల్ విద్యార్థి ముఖేశ్ ఎంపికైనట్టు హెచ్‌ఎం దుగ్గి బాబూరావు తెలియజేశారు. ఈ నెల 29వ తేదీ నుంచి డిసెంబరు 1 వరకు చిత్తూరులో జరిగే 69వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టులో ముఖేశ్ పాల్గొంటాడని తెలియజేశారు.

బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు వీరలక్ష్మి


పి.వీరలక్ష్మి

అమరావతి, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఈ నెల 28 నుం చి నంద్యాలలో జరిగే అండర్-17 రాష్ట్రస్థాయి బేస్‌బాల్ పోటీలకు గుంటూరు జిల్లా జట్టుకు మండెపూడి హైస్కూల్ విద్యార్థి పోదిలి వీరలక్ష్మి ఎంపికయినట్లు పీడీ సంజీవరావు తెలిపారు. వీరలక్ష్మిని ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణాదేవి, ఎంఈవోలు శివప్రసాద్, శివబాబు, బోధన సిబ్బంది అభినందించారు.

ఓటరు లిస్ట్ మ్యాపింగ్ పూర్తి చేయాలి

● తహసీల్దార్ కరుణకుమార్

దుర్గి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఓటరు లిస్ట్ మ్యాపింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్ కరుణకుమార్ అన్నారు. గురువారం స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో బీఎల్‌వోలు, వీఆర్వోలతో ఆయన సమావేశం నిర్వహించి ఓటరు లిస్ట్ మ్యాపింగ్‌పై శిక్షణనిచ్చారు. ప్రస్తుతం 22 శాతం మాత్రమే మ్యాపింగ్ జరిగిందన్నారు. త్వరలో ఫ్యామిలి మ్యాపింగ్ 90 శాతం పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో బీఎల్‌వోలు, వీఆర్వోలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ కరుణకుమార్





ఎంత చెక్కగా ఉన్నాయో!

● ఆకట్టుకుంటున్న వేప కలపతో ఆట బొమ్మలు

● రాజధాని పరిధి రాయపూడిలో ఉపాధి కళ



రాష్ట్ర రాజధాని అమరావతిలోని రాయపూడి గ్రామంలో వేప కలపతో తయారు చేస్తున్న చిన్నారుల ఆట వస్తువుల తయారీ పరిశ్రమ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పలు రకాల బొమ్మలను ఆకర్షణీయంగా తయారు చేస్తూ.. మార్కెటింగ్ చేస్తున్నారు. ఇవి కళాత్మకం గా ఉండటంతో విక్రయాలు పెరిగాయని నిర్వాహకులు చెబుతున్నారు. చిన్నారుల ఆడుకునే వస్తువులు కావడంతో.. వీటిని అలవాటు చేస్తే.. ప్లాస్టిక్ వస్తువుల నుంచి వారిని దూరం చేయొచ్చు. పిల్లలు పొరపాటున ఈ బొమ్మలను నోటిలో పెట్టుకున్నా.. ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ పరిశ్రమతో గ్రామంలోని పలువురికి ఉపాధి లభిస్తోంది.

-తుళ్లూరు, ఆంధ్రజ్యోతి

శక్తిస్వరూపిణి..బగళాముఖి

● వైభవంగా కార్తిక అమావాస్య హోమం



చందోలులో వేంచేసియున్న శ్రీబగళాముఖి అమ్మవారు

పిట్టలవానిపాలెం, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న బగళాముఖి అమ్మవారి దేవస్థానంలో అమావాస్య హోమ పూజా కార్యక్రమాలను గురువారం ఘనంగా చేపట్టారు. 82వ అమావాస్య దివ్యహోమ కార్యక్రమాన్ని 9 మంది వేద పండితులు నిర్వహించారు. కార్తిక మాస అమావాస్య సందర్భంగా బగళాముఖి అమ్మవారు శక్తిస్వరూపిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కార్తిక మాసంలో చివరి రోజు భక్తులు ఆలయంలో కుష్మాండ దీపాలు వెలిగించారు. బాపట్లకు చెందిన విజయలక్ష్మి నాద స్వర బృందం ఆధ్వర్యంలో మంగళవాయిద్యాలతో వేదస్వస్తితో కార్యక్రమాలను నిర్వహించారు. ప్రముఖ పండితులు శ్రీ కృష్ణకిశోర్ వ్యాఖ్యానం ఆకట్టుకుంది. హోమ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని సతీమణి జానకిలక్ష్మి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెనాలికి చెందిన రంగిశెట్టి రమేష్ అమ్మవారి గీతాన్ని రచించారు. బాలగాయకుడు ఆల పృధ్వీమనోజ్ గానాలాపన చేశారు. ఎంపీ సతీమణి చేతులమీదగా గీతాన్ని ఆవిష్కరించారు. దేవస్థానం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కలకోట చక్రధర్‌రెడ్డి, కమిటీ సభ్యులు కేశరాజు పట్టాభిరామారావు, వక్కలగడ్డ ప్రసాద్, ఈఓ జి.నరసింహమూర్తి కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

కుష్ఠు రోగులపై సర్వే

● డీహెచ్ డాక్టర్ పద్మావతి

గుంటూరు (మెడికల్), నవంబరు 20(ఆంధ్రజ్యోతి): కుష్ఠు సర్వే పకడ్బందీగా నిర్వహించాలని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ కె. పద్మావతి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కుష్ఠు సర్వేలో గురువారం నాటికి 66,52,563 మందిని స్క్రీనింగ్ చేయగా, వారిలో తదుపరి పరీక్షల కోసం(రీ ఎగ్జామినేషన్) 5,085 మందిని మెడికల్ ఆఫీసర్ల వద్దకు పంపామని ఆమె తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు జరిగే ఇంటింటి సర్వేలో ఆశా వర్కర్, మేల్ వలంటీర్ తప్పనిసరిగా ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పాల్గొనాల్సింటుందని తెలిపారు. స్క్రీనింగ్ కోసం ఇంటింటికీ వచ్చే ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. అనుమానిత కేసుల వివరాల్ని దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు పంపుతారని చెప్పారు. లక్షణాలు బయటపడగానే ఆ వ్యక్తి చుట్టుపక్కల ఉన్న 300 ఇళ్లను మళ్లీ ఫోకల్ లెప్రసీ సర్వే చేస్తారని, అలాగే ఆ వ్యక్తి ఇంట్లో ఉన్న వారికి, చుట్టుపక్కల ఉన్న కనీసం 30 నుంచి 40 మందికి సింగిల్ డ్రగ్ రెజిమన్, పెప్ మందులిస్తారని తెలిపారు. కుష్ఠు వ్యాధిగ్రస్తులకు మల్టీ డ్రగ్ ట్రీట్మెంట్‌ను ఉచితంగా ఇవ్వడం ద్వారా నివారణకు చర్యలు తీసుకుంటామన్నారు. అవగాహన కరపత్రాల్ని ప్రతి ఇంటికీ పంపిణీ చేయడం, ప్రధాన కూడళ్ల వద్ద బ్యానర్లను ప్రదర్శించడం ద్వారా పెద్దఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా 10వ తేదీన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, లెప్రసి కాలనీల్లో డిజెబిలిటీ ప్రివెన్షన్ అండ్ మెడికల్ రిహాబిలిటేషన్ క్యాంప్ నిర్వహిస్తారన్నారు. ఈ క్యాంపుల ద్వారా అంగవైకల్యం ఉన్నవారికి ఫిజియోథెరపీ చేస్తారని చెప్పారు. నయంచేయడానికి వీలుపడని సమస్యని రికన్‌స్ట్రక్టివ్ సర్జరీ ద్వారా సరిచేస్తారని తెలిపారు. ఈ సర్జరీ చేసిన వారికి రూ.12 వేలు ప్రభుత్వం అందజేస్తోందన్నారు. చికిత్స సమయంలో రూ.6 వేలు ఫస్ట్ ఫాలోఅప్, సెకండ్ ఫాలోఅప్‌లకు రూ.3 వేలు చొప్పున ప్రభుత్వం ఇస్తుందన్నారు.

తెలంగాణ ఎడ్లకు మొదటి బహుమతి

కారంపూడి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పల్నాటి వీరారాధన ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక నూతన బస్టాండ్ సమీపంలో గురువారం జూనియర్ విభాగం ఎడ్ల బండ లాగుడు పోటీలను నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన మేకా రామకృష్ణ, ప్రతీక్ ఎడ్లజత నిర్ణీత సమయంలో బండను 3,195 అడుగుల దూరం లాగి ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం మద్దిరాల



ప్రథమస్థానం సాధించిన తెలంగాణ రాష్ట్ర ఎడ్లజత

ముప్పాళ్లకు చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎడ్లజత 3,158 అడుగులతో రెండో స్థానం, బాపట్ల జిల్లా చుండూరు మండలం వేటపాలేనికి చెందిన అత్తోట శిరీషా చౌదరి, శివకృష్ణ చౌదరి ఎడ్లజత 3,016 అడుగులతో మూడోస్థానం, గుంటూరు జిల్లా లింగాయపాలేనికి చెందిన యల్లం సాంబశివరావు ఎడ్లజత 2,693 అడుగులతో నాలుగో స్థానం, గుంటూరు జిల్లా కాకుమాను మండలం కొండపాటూరుకు చెందిన పోతిన లక్షిత్ చౌదరి ఎడ్ల జత 2,509 అడుగులతో ఐదోస్థానం, బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన సుఖవాసి సతీష్‌బాబు ఎడ్లజత 2,250 అడుగులతో ఆరోస్థానం దక్కించుకున్నాయి. పోటీల అనంతరం విజేత ఎడ్ల జతల యజమానులకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, సర్పంచ్ సరస్వతి బాలునాయక్, మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్ యాదవ్, మునుగోటి సత్యనారాయణ, ఉన్నం లక్ష్మీనారాయణ, సొసైటీ అధ్యక్షుడు నాగవరపు రామకృష్ణ, పట్టణ అధ్యక్షుడు బొమ్మిన శేషగిరిరావు పాల్గొన్నారు.

రాజధానిపై.. ఫోకస్

● ఒక్కో సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం అడుగులు

● డిసెంబరు 15 నుంచి పెగ్ మార్కింగ్, హద్దురాళ్ల ఏర్పాటు

● వచ్చే పార్లమెంటు సమావేశాల్లో అమరావతి బిల్లు?

● ప్రతి నెలా మూడో శనివారం రైతు జేఏసీతో సీఆర్డీఏ సమావేశం

● రాజధాని రైతుల సమావేశం నేపథ్యంలో సీఆర్డీఏ స్పందన





రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం, ఏపీ సీఆర్డీఏ దృష్టి సారించింది. రాజధాని కోసం భూములిచ్చిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 17న గుంటూరులో రాజధాని రైతు ఐక్య కార్యచరణ సమితి నేతలు సమావేశమై ప్రభుత్వం, సీఆర్డీఏ తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించారు. రైతులు సీఆర్డీఏ దృష్టికి తీసుకువచ్చిన 14 సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు అడుగులు వేస్తున్నారు.

గుంటూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): గత టీడీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ ప్లాట్లలో చాలా చోట్ల హద్దు రాళ్లు పోయాయి. వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం, కూటమి ప్రభుత్వం వచ్చాక అమరావతిలో చేపట్టిన పలు కార్యక్రమాలు, ఇతర కారణాల వల్ల ఆయా ప్రాంతాల్లోని రిటర్నబుల్ ప్లాట్లలో హద్దురాళ్లు గల్లంతయ్యాయి. దీంతో ఎవరి ప్లాటు ఎక్కడ ఉందో తెలియని అయోమయ స్థితిలో భూదాతలు పడ్డారు. ఆ కారణంతో కొంతకాలంగా రైతులు రిటర్నబుల్ ప్లాట్లకు హద్దురాళ్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తు న్నారు. దీనిపై స్పందించిన మంత్రి నారాయణ వచ్చే నెల 15వ తేదీ నుంచి ఎల్పీఎస్ లే అవుట్లలో రాళ్లు లేని ప్లాట్లకు పెగ్ మార్క్ చేసి, హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయిం చారు. మూడు నెలల వ్యవధిలో హద్దురాళ్ల ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

● రాజధానిపై గెజిట్‌కు కసరత్తు..

ఐదేళ్ల వైసీపీ పాలనానుభవాల నేపథ్యంలో రాజధాని ప్రాంత వాసుల నుంచి అమరావ తిపై ప్రత్యేక డిమాండ్ తెరమీదకు వచ్చింది. రాష్ట్ర రాజధానిగా అమరావతిని గుర్తిస్తూ పార్లమెంటులో చట్టం చేయాలని రైతులు సహా పలువురు డిమాండ్ చేస్తున్నారు. తాజా గా జరిగిన సమావేశంలో రైతు నేతలు సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు దృష్టికి ఈ డిమాండును తీసుకువెళ్లారు. దీనికి సంబంధిం చిన సాంకేతిక, న్యాయపరమైన సమస్యలను పరిష్కరించి వచ్చే పార్లమెంటు సమావేశాల్లో పార్లమెంటుకు గెజిట్‌ను పంపేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. కాగా, కొంతకా లంగా ప్రతి శుక్రవారం రైతుల సమస్యలపై గ్రీవెన్సు నిర్వహిస్తున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో రైతుల సమస్యల పరిష్కారం కో సం ఇక నుంచి ప్రతి నెలా మూడో శనివారం రైతు జేఏసీతో సీఆర్డీఏ ప్రత్యేక సమావేశం నిర్వహించేందుకు ముందుకు వచ్చింది. వీటితోపాటు వీధిపోటు సమస్యపై కూడా చర్యలు చేపట్టింది. వీటితోపాటు గ్రామ కంఠ భూముల సమస్య, ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పెంపుదల, భూసమీకరణలో లేని భూముల్లో ప్లాట్లు ఇచ్చిన సమస్యలు ప్రభుత్వం ముందున్నాయి.

డ్రైవరన్న.. జర భద్రం

● రాత్రి తాగి ఉదయం డ్రైవింగ్‌కు... ● తనిఖీల్లో పట్టుబడుతోన్న డ్రైవర్‌బాబులు... ● ఇటీవల తనిఖీల్లో వెలుగులోకి.... ● చిన్నపాటి చర్యలతో మమ...



గుంటూరులోని ఎన్‌టీఆర్ బస్టాండ్

గుంటూరు, నవంబరు 20(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం...సుఖవంతం.. శుభప్రదం అంటూ అధికారులు ప్రకటనలు చేస్తుంటే కొందరు డ్రైవర్ బాబుల చేష్టలతో అప్రతిష్టపాలయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. ఇటీవల ఆర్టీసీ గ్యారేజ్‌లలో చేసిన తనిఖీల్లో కొందరు డ్రైవర్ బాబులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. మరోసారి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగం చిన్నపాటి చర్యలతో సరిపెట్టటంపై విమర్శలు వెల్లువెత్తుతోన్నాయి. ఆర్టీసీలో నిత్యం వేలాది మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లా కేంద్రం గుంటూరు నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల్లో పెద్ద ఎత్తున తరలివెళుతున్నారు. ఇక తెల్లవారుజామునే ఫస్టు బస్సు ప్రారంభంలోనే డ్రైవర్‌కు గ్యారేజ్‌లో డ్రంక్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తారు. రాత్రి మద్యం తాగి పడుకొని నిద్రలేచి విధులకు వచ్చిన కొందరు డ్రైవర్‌బాబులు ఇటీవల తనిఖీల్లో పట్టుపడటం చర్చనీయాంశంగా మారింది. వీరిలో గుంటూరు - 2 డిపోలో ముగ్గురు, గుంటూరు - 1 డిపోలో ఒకరు, మంగళగిరి డిపోలో ముగ్గురు, పొన్నూరు డిపోలో ఇద్దరు, తెనాలి డిపోలో ఒకరు చొప్పున పరీక్షల్లో పట్టుపడ్డారు. వారిని తక్షణమే విధుల నుంచి తప్పించి నివేదికను అధికారులకు అందజేశారు. ఇందులో ఎక్కువగా రాత్రి తాగి పడుకొని ఉదయాన్నే విధులకు చేరుతున్న వారే తనిఖీల్లో పట్టుపడుతున్నారని తెలిసింది. ఇటువంటి విషయాన్ని ఎంతో సీరియస్‌గా పరిగణించాల్సిన అధికారులు సాదాసీదాగా పరిగణించటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. మందు బాబులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చిన్నపాటి చర్యలతో వారిపై జాలి ప్రదర్శించటంపై విమర్శలు వెల్లువెత్తుతోన్నాయి. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుపడిన వారిని సదరు డిపో నుంచి మార్చి తాత్కాలికంగా పక్క డిపోలోకి బదిలీ చేయటం వంటి చర్యలతో మమ అనిపిస్తున్నారు. దాంతో కొన్ని రోజుల తరువాత సదరు డ్రైవర్ బాబులు మరలా అదే డిపోనకు చేరిపోతున్నారు. దాంతో ఇటీవల ఇటువంటి కేసులు పెరిగిపోతున్నాయన్నవిమర్శలు వినిపిస్తున్నాయి.

మధ్యలోనూ తనిఖీలు చేయాల్సిందే...

కాగా తెల్లవారుజామున ఫస్ట్ బస్సు బయల్దేరే సమయంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించటంతోనే సరిపెట్టకుండా మధ్యలోనూ తనిఖీలు నిర్వహించాలన్న డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. ఇక అద్దె బస్సుల డ్రైవర్‌లకు తనిఖీల పరిస్థితి ఏమిటో ఎవరికి తెలియని రహస్యంగా మారిందన్న విమర్శలు ఉన్నాయి. ఇక మధ్యాహ్నం సమయంలో కొందరు డ్రైవర్‌లు డ్రైవింగ్ విధులకు చేరుతుంటారు. అటువంటి సమయాల్లో వారికి తనిఖీలు ఉండటం లేదు. ఇటువంటి కేసుల్లో పట్టుబడిన డ్రైవర్‌బాబులకు కఠినంగా చర్యలు తీసుకుంటే పునరావృతం కాకుండా ఉంటాయన్న డిమాండ్ ప్రయాణీకుల నుంచి వినిపిస్తోంది.

సీరియస్‌గానే పరగణిస్తాం

● డీపీటీవో సామ్రాజ్యం

డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షల్లో పట్టుపడితే అటువంటి కేసులపై సీరియస్‌గానే పరిగణిస్తాం. తనిఖీల్లో వచ్చిన నమోదు శాతంతో పాటు కేసును బట్టి చర్యలు తీసుకుంటాం. ఇటువంటి పరీక్షల్లో పట్టుబడిన వారిపై చర్యలకు నిబంధనలున్నాయి. నిబంధనల ప్రకారం డ్రైవర్‌లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

నిరుపయోగం.. నిర్లక్ష్యం

గుంటూరు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నిత్యం వేలాది మంది ప్రయాణికులతో రద్దీగా ఉండే గుంటూరు ఎన్‌టీఆర్ బస్టాండ్‌లో సౌకర్యాలు లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం ప్రారంభ సమయంలోనే బస్టాండ్లలో సౌకర్యాలు పెంచాలని ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే బస్టాండ్‌లలో పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంటోంది. పే అండ్ యూజ్ మరుగుదొడ్లు మినహాయిస్తే ఇతర బహిరంగ మరుగుదొడ్లు దుర్వాసనతో అధ్వానంగా ఉంటున్నాయి. నిర్వహణ సరిగా లేక నిరుపయోగంగా మారుతున్నాయి. అధికారుల అలసత్వం, కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం వెరశి బస్టాండ్‌లో పారిశుద్ధ్యం అధ్వానంగా మారుతోంది. బస్టాండ్‌లో ఉంచాల్సిన కుర్చీలను ప్లాట్ ఫాం మీదకు తీసుకొచ్చి పనులు చేసే ప్రాంతంలో ఏర్పాటు చేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. మరి కొన్ని కుర్చీలు విరిగిపోవడంతో మూలన పడేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఎన్‌టీఆర్ బస్టాండ్ ఆవరణలో పర్యటించి సౌకర్యాలపై దృష్టి పెట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.




బస్టాండ్ ప్రాంగణంలో మూలనపడేసిన కుర్చీలు



బస్టాండ్ ఆవరణలో నిరుపయోగంగా ఏర్పాటు చేసిన కుర్చీలు

ప్రకాశం బ్యారేజీ దిగువకు 400 క్యూసెక్కులు



ప్రకాశం బ్యారేజీ దిగువకు విడుదల అవుతున్న కృష్ణానది వరదనీరు

తాడేపల్లి టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల తగ్గించడంతో ప్రకాశం బ్యారే జీ వద్ద కృష్ణానది వరద ఉధృతి స్వల్పంగా కొనసా గుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టు ప్రధా న వాగుల నుంచి 9,109 క్యూసెక్కుల వరద నీరు గురువారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతుం డగా 400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా తూ ర్పు డెల్టా కాలువకు 3,925, పశ్చిమ డెల్టాకు 4,513, గుంటూరు ఛానల్‌కు 271 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు జేఈ తెలిపారు.

సాగర్ ప్రాజెక్ట్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయం నీటి మట్టం గురువారం నాటికి 585.00 అడుగులు ఉంది. ఇది 297.43 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10వేలు, ఎడమ కాలువ ద్వారా 3259, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,394, ఎస్ఎల్‌బిసి ద్వారా 1200, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 43,853 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 43,853 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

పులిచింతలలో..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో గురువారం 41.98 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి వెయ్యి క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా రెండు వేల క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, మొత్తం 2,400 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల అవుతుంది.

లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి: డీఎంహెచ్‌వో రవి

నరసరావుపేట లీగల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లాలో లెప్రసీ, ఎయిడ్స్, టీబీల నివారణ కోసం లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి గురువారం పేర్కొన్నారు. పట్టణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన అధ్యక్షతన అక్టోబరు నెల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని లెప్రసీ విభాగంలో కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం నవంబర్ 17 నుంచి 30వ తేదీ వరకు జరుగుతుందన్నారు. టీబీ కేసులపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డాక్టర్ మాధవిలతా, డాక్టర్ మురళీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

చిలకలూరిపేటలో పోలీసుల తనిఖీలు

చిలకలూరిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో మావోయిస్టుల ఉనికి నేపథ్యంలో పోలీసులు చిలకలూరిపేట జాతీయ రహదారి పక్కన ఉన్న చౌదరయ్య హెల్త్ క్లబ్‌లోని ఒక బీఈడీ కళాశాలలో గురువారం తెల్లవారుజామున తనిఖీలు నిర్వహించారు. కళాశాలలో చదువుతున్న ఒరిస్సా విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అక్కడి నుంచి వచ్చి కళాశాలలో మకాం చేశారు. పోలీసులు వారందరిని విచారించి వివరాలు సేకరించినట్టు తెలిసింది.

చోరీకి గురైన ఫోన్లు బాధితులకు అప్పగింత

యడ్లపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): చోరీకి గురైన 4మొబైల్ ఫోన్లను ట్రాక్‌చేసి రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు రూరల్ సీఐ సుబ్బనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా, చోరీకి గురైనా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని రికవరీ చేసేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ టి.శివరామకృష్ణ, ప్రొబేషనరీ ఎస్ఐ ఆర్.శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

23న నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్

వినుకొండ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): స్థానిక సిద్ధార్థనగర్‌లోని గీతమ్స్ హైస్కూల్‌లో ఈ నెల 23వ తేదీ ఆదివారం ఉదయం 9గంటలకు నవోదయ మోడల్ గ్రాండ్ టెస్ట్ - 2025 నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, ప్రిన్సిపల్ ఎం. కృష్ణవేణి గురువారం తెలిపారు. వివరాలకు 7013800787, 6304491025లలో సంప్రదించవచ్చన్నారు.

'ఎన్‌కౌంటర్లపై న్యాయ విచారణ జరపాలి'

నరసరావుపేట టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): అల్లూరు జిల్లా మారేడుమల్లిలో హిడ్మా, ఆయన భార్య రాజే, మరో నలుగురు, అనంతరం టెక్ శంకర్‌తో సహా ఏడుగురు ఎన్‌కౌంటర్, అరెస్టులపై న్యాయ విచారణ జరపాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం నరసరావుపేటలోని మున్సిపల్ గాంధీ పార్కు వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎం నాయకులు వై వెంకటేశ్వరరావు, నల్లపాటి రామారావు, జిల్లా అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, కార్యదర్శి జీ రామకృష్ణ, పౌర హక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శిఖినం చిన్న, ప్రజా కళా మండలి రాష్ట్ర నాయకురాలు ఉన్నం రాణి తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత

నరసరావుపేట లీగల్, నవంబరు 20, (ఆంధ్రజ్యోతి): ఇంటి ఎదుట ఆడుకుంటూ తప్పిపోయిన బాలికను తల్లిదండ్రుల ఫిర్యాదుపై రెండో పట్టణ పోలీసులు గంటల వ్యవధిలో వెతికి వారికి అప్పజెప్పారు. పట్టణంలోని మూడు బావుల సెంటర్‌కు చెందిన వేల్పూరి మంగమ్మ, కుమార్‌ల నాగు సంవత్సరాల కుమార్తె ఎస్తేరు ఇంటి ముందు ఆడుకుంటూ మధ్యాహ్నం తప్పిపోయింది. బాలిక తల్లి రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించటంతో స్పందించిన ఎస్ఐ లేఖ ప్రియాంక సిబ్బందితో గాలించి, బాలిక ఆచూకీ ఆచూకీ కనుగొని తల్లికి అప్పగించారు.

కార్మికుల ధర్నా

నరసరావుపేట టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన ఎన్నిక హామీలను తక్షణమే అమలు చేయాలని పల్నాడు భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. గురువారం నరసరావుపేట పట్టణంలోని గాంధీ మున్సిపల్ పార్కువ వద్ద ధర్నా చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు అవ్వారు ప్రసాదరావు, అధ్యక్షుడు కోట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సిలార్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలు ఏర్పాటు చేయండి: డ్వామా పీడీ

నరసరావుపేట రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ప్రోగ్రాం అధికారులు సంయుక్తంగా గ్రామ పంచాయతీలలో జాబు కార్డులు చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి, నివేదికను జిల్లా కార్యాలయంలో అందజేయాలని డ్వామా పీడీ సిద్ధలింగమూర్తి ఆదేశించారు. వివరాలను గ్రామ సభలో చదివి వినిపించి పనులు ఎంపిక చేయడం తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు.

విద్యార్థులకు మెరిట్ అవార్డులు

రొంపిచర్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని విప్పర్లరెడ్డిపాలెంలోని పీఎం శ్రీ ఏపీ మోడల్ పాఠశాలలో గత సంవత్సరం 10వ తరగతి చదివిన ఇద్దరు విద్యార్థులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ మెరిట్ అవార్డులకు ఎంపికైనట్టు పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీ రవి నాయక్ గురువారం తెలిపారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు రామావత్ మోతీ బాయి, కోటా వైష్ణవిలు ఎంపికయ్యారన్నారు. అవార్డుతో పాటు మోతీబాయికి రూ.60వేలు, వైష్ణవికి రూ.50వేలు అందించనున్నారు. ఈ సందర్భంగా వారిని ఎస్ఎంసీ చైర్మన్, గ్రామ పెద్దలు అభినందించారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశం

వినుకొండ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): సీపీఐ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి సారమ్మ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పలు సమస్యల పరిష్కారానికి డిసెంబరు 12న జరిగే చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాల తోడ్పాటు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



గాంధీ, నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న జీవీ, మక్కెన

శావల్యాపురం, నవంబరు20 (ఆంధ్రజ్యోతి): రైతులకు వివిధ రాయితీలు, రుణాలు అందిస్తూ వారి ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు ఎంతో తోడ్పాటునందిస్తున్నాయని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం సొసైటీ కార్యాలయంలో 72వ సహకార వారోత్సవాల ముగింపును సొసైటీ చైర్మన్ గడిపూడి విశ్వనాథం, సీఈవో జాలాది నాగప్రసాద్‌ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, జీడీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు పాల్గొని సహకార జెండా ఎగురవేసి, గాంధీ, నెహ్రూ చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు, మాజీ మండలాధ్యక్షులు గోరింట్ల హనుమంతరావు, గద్దె వీరమస్తాన్‌రావు, డీసీ చైర్మన్ వెంకటనారాయణ, తహసీల్దార్ అర్జున్‌నాయక్, ఎంపీడీవో సీతారామయ్య, అసిస్టెంట్‌రిజిస్ట్రార్ రామిరెడ్డి, మేనేజర్ రవికుమార్, సూపర్‌వైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండలంలోని ఐనవోలులో గురువారం సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గుర్రపునాయుడుపాలెం సొసైటీ చైర్‌పర్సన్ ముంద్రు సుబ్బారావు సహకార జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో సీఈవో పీ వెంకట రామిరెడ్డి, ఐనవోలు డీసీ చైర్మన్ రావుల బుజ్జి, టీడీపీ నాయకులు రేవెళ్ళ బుల్లయ్య నాయుడు, ఆంజనేయులు, ప్రసాదు, వీ గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడులో సహకార వారోత్సవాలు గురువారం నిర్వహించారు. సంఘ చైర్‌పర్సన్ పొనుగోటి శ్రీనివాసరావు జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ సీఈవో వైవీ నారాయణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పరసన్ మోదుగుల కొండలరావు, బుచ్చిపాపన్నపాలెం చైర్‌పర్సన్ సూరాబత్తుల రామారావు, రొంపిచర్ల చైర్‌పర్సన్ పల్లెల వెంకటరత్నారెడ్డి, జీడీసీసీబీ మేనేజర్ మిరియాల కోటేశ్వరరావు, ఫీల్డ్ ఆఫీసర్ బొప్పూడి వెంకటేశ్వర్లు, వీర నాగేశ్వరరావు, దీపక్, వీరారెడ్డి, మల్లికార్జున్, రైతు సోదరులు పాల్గొన్నారు.

వైసీపీ హయాంలో ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



గణపవరంలో ఫిల్టర్ బెడ్‌లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పుల్లారావు

నాదెండ్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేశారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని గణపవరంలో రూ.34లక్షల అంచనా వ్యయంతో మరమ్మతులు చేసిన రక్షిత నీటి పథకం ఫిల్టర్ బెడ్‌లను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ సహకారంతో 30వేల జనాభా కలిగిన గణపవరం ప్రజల తాగు నీటి సమస్యను పరిష్కరించామన్నారు. గతంలో చిలకలూరిపేట నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రికి పరిశుభ్రమైన తాగునీరు ఇవ్వాలన్న ఆలోచనే లేకపోయిందన్నారు. డబ్బు యావతో ప్రజల ప్రాణాలను గాలికి వదిలి ఆరోగ్యశాఖను అనారోగ్య శాఖగా మార్చిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ చొరవతో 34 లక్షలతో తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. తాగునీటి పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వాటర్ గ్రిడ్‌లో ప్రాజెక్టులో చేర్చామని, భవిష్యత్‌లో నియోజకవర్గ ప్రజలకు తాగునీటి సమస్య ఉండదన్నారు. ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలను సంప్రదించి వారితో కలసి త్వరలోనే నూతన ఫిల్టర్ బెడ్‌లను ప్రారంభిస్తామని పుల్లారావు వివరించారు. ఆయన వెంట మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మునిసిపల్ చైర్మన్ షేక్ రఫానీ, జనసేన ఇన్‌చార్జ్ తోట రాజా రమేష్, నాయకులు గంగా శ్రీనివాసరావు, పెంటాల శేషయ్య, వలేటి హిమవంతరావు, కెల్లంపల్లి అచ్చయ్య తదితరులు ఉన్నారు.

చిన్నారిని ఆదుకుంటాం...

చిలకలూరిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తలసేమియాతో బాధపడుతున్న పట్టణంలోని 38వ వార్డుకు చెందిన చిన్నారి దూపాటి విజయకుమారికి మరింత సాయం అందిస్తామని ప్రత్తిపాటి పుల్లారావు హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటికి ఆ చిన్నారి కుటుంబ సభ్యులు సాయంకోసం మొరపెట్టుకున్నారు. ఇప్పటివరకు చిన్నారి ఆరోగ్య ఖర్చులకు రూ.10లక్షల వరకు ఆర్థికసాయం అందేలా చేసిన ప్రత్తిపాటి మరో మారు పాప తాతయ్య శివమణి, తల్లిదండ్రుల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

● బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అరవిందబాబు



నాగ సురేంద్ర కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

నరసరావుపేట టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలోని కంభంపాలెంకు చెందిన టీడీపీ కార్యకర్త బాపనపల్లి నాగ సురేంద్ర ప్రమాదవశాత్తు ఇటీవల మృతిచెందారు. ఈ నేపథ్యంలో గురువారం టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో నాగ సురేంద్ర కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా పథకం కింద రూ.5 లక్షల చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి క

మైనార్టీల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతోందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. గురువారం నరసరావుపేటలోని నియోజకవర్గ కార్యాలయంలో ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజమ్‌లకు రూ.5 వేలు గౌవర వేతనం అందజేశారు. 50 మంది ఇమామ్‌లు, మౌజమ్‌లకు గౌరవవేతనం నేరుగా ఖాతాలలో జమచేశారు. ఈ సందర్భంగా ఇమామ్‌లు, మౌజమ్‌లు, ఎమ్మెల్యే అరవిందబాబును సన్మానించారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

● నరసరావుపేట రూరల్: బీసీల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ప్రత్యేక కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట మండలం తెలుగుదేశం పార్టీ బీసీ కమిటిని గురువారం ఎమ్మెల్యే అరవిందబాబు ప్రకటించారు. మండల టీడీపీ బీసీ కమిటీ అధ్యక్షుడిగా దాసరి నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా బీమవరపు దుర్గారావు, సెక్రటరీగా విభారం పట్టపు శ్రీరాములు, మరికొంత మంది మండల కమిటీలో సభ్యులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా అరవిందబాబును నూతనంగా ఎన్నికైన సభ్యులు సత్కరించారు.

● నరసరావుపేట టౌన్: ప్లాస్టిక్ కవర్ల నిర్మూలనపై నరసరావుపేట పట్టణంలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పట్టణంలోని వినుకొండ రోడ్డు, బస్టాండ్ ప్రాంతం, మార్కెట్ యార్డు, తదితర ప్రాంతాలలో తిరిగి ప్లాస్టిక్ కవర్స్ వద్దు, జూట్ కవర్స్ ముద్దు అంటూ ప్రచారం చేశారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

యడ్లపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14 నుంచి వారం రోజులపాటు నిర్వహించిన గ్రంథాలయవారోత్సవాలు గురువారం ముగిశాయి. వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాస రచన, ముగ్గులపోటీలు, కథలు చెప్పడం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ముగింపు కార్యక్రమానికి సామాజిక సాంస్కృతిక వేదిక బాసట అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు ముఖ్యఅతిథిగా విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి చేవూరి అంజమ్మ, ఎల్ భాస్కరరావు, తాటిపర్తి శ్రీనివాసరెడ్డి, ఎడ్లూరి సంజీవరావు, అనూష, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: శాఖా గ్రంథాలయం, మురికిపూడి శాఖ గ్రంథాలయంలలో వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షురాలు కొత్త కుమారి అధ్యక్షత వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, దేవదాయ ధర్మదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అశోక్ కుమార్‌లు ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. మన్యం జిల్లా పార్వతీపురంనకు చెందిన బెహరా ఉమామహేశ్వరరావు రాసిన చెట్టు చెప్పిన కథ పిల్లల నవల ఆవిష్కరణ జరిగింది. కాగా మురికిపూడి శాఖా గ్రంథాలయ అధికారి స్వర్ణ ఏసుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో హైస్కూలు హెచ్ఎం డి.ధనలక్ష్మి పాల్గొని వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు.

● ఈపూరు: పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తుందని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రాపర్ల జగ్గారావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవం ముగింపు కార్యక్రమాలు ఈపూరు, ముప్పాళ్ళ గ్రంథాలయాల్లో గురువారం జరిగాయి. కార్యక్రమాల్లో తహసీల్దార్ నళిని, ఎంపీడీవో ఉమాదేవి, సర్పంచ్ పి.చెంచయ్య, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎం చిన్న ప్రసాదు, గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: బొల్లాపల్లిలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో రామావత్ సేవా నాయక్, ఎంఈవో జీ చిన్నపరెడ్డి పాల్గొని బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో గంగనబోయిన ఆంజనేయులు, ఈపూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ షేక్ కాశిం, కందుల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: రొంపిచర్ల, సంతగుడిపాడు గ్రామాల్లో జరిగిన గ్రంథాలయ వారోత్సవాల ముంగింపు కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు కె.రమణారెడ్డి, నాగుల్ మీరావలి, కె.శ్రీనివాసరావు, ఎ.వెంకటరావు, కె.రామకోటేశ్వరరాపాల్గొన్నారు.

● నరసరావుపేట రూరల్: మండలంలోని ఉప్పలపాడు గ్రంథాలయంలో ఆటలు పోటీలు, క్విజ్, వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గ్రంధపాలకులు వెంకట్రావు, హెచ్ఎం సీహెచ్ నాగేశ్వరరావు, శనివారపు సుబ్బారెడ్డి, నంద్యాల కోటిరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని బహుమతులు అందజేశారు.

నిధులు మంజూరు చేయండి: డాక్టర్ జాస్తి వీరాంజనేయులు

నరసరావుపేట రూరల్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామ పంచాయతీలకు, జిల్లా పరిషత్‌లకు నిధులు మంజూరు చేయాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ రామ్ ప్రతాప్‌కు ఢిల్లీలోని కేజీ మార్గ్‌లో ఆయన కార్యాలయంలో కలిసి గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మరో వినతిపత్రాన్ని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు రాజీవ్ రంజన్‌సింగ్ కార్యాలయ ఆఫీసర్ ఆన్ డ్యూటీ బీరేంద్ర కుమార్ మిశ్రాకు అందించారు.

ఆదినారాయణకు కోడెల శివరామ్ నివాళి



ఆదినారాయణ మృత దేహం వద్ద నివాళులర్పిస్తున్న కోడెల శివరామ్

రొంపిచర్ల, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పరగటిచర్ల గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ చిగురుపాటి ఆదినారాయణ మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న డాక్టర్ కోడెల శివరామకృష్ణ పరగటిచర్ల గ్రామంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కొక్కిరాల శ్రీనివాసరావు, కామినేని రంగారావు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు టీడీపీ అండగా ఉంటుంది

● చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



కారుమంచిలో బాధితకుటుంబాలకు చెక్కులు అందజేస్తున్న చీఫ్‌విప్ జీవీ

కారుమంచి (శావల్యాపురం) నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని కారుమంచిలో ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు బత్తుల నాగమూర్తెమ్మ, యశోదకుమారి, షేక్ మస్తాన్‌వలి కుటుంబసభ్యులను జీవీ గురువారం పరామర్శించారు. మృతిచెందిన కార్యకర్తల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున ప్రమాద బీమా చెక్కులను జీవీ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ మాజీ మండలాధ్యక్షులు యరమాసు కోటేశ్వరరావు, గ్రామపార్టీ అధ్యక్షులు ముప్పా గిరిప్రసాద్, ఇన్‌చార్జి సర్పంచ్ మల్లాపరపు గాలెయ్య, సొసైటీ చైర్మన్ గోపాళం శివప్రసాద్, ఎంపీటీసీ యూనిట్ ఇన్‌చార్జి కోటా హరిబాబు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరిన వంతెనను పరిశీలించిన జీవీ

కారుమంచి (శావల్యాపురం) నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కారుమంచి సమీపంలో అద్దంకి బ్రాంచ్ కెనాల్‌పై శిథిలావస్థకు చేరిన వంతెనను చీఫ్‌విప్ జీవీ అంజనేయులు గురువారం పరిశీలించారు. వంతెన ప్రమాదకరంగా ఉండటంపై స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులకు ఫోన్‌చేసి వంతెనను తొలగించి తక్షణమే పునర్నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.

వైద్య శిబిరం ప్రారంభం

కారుమంచి (శావల్యాపురం) నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మారుమూల ప్రాంతాల్లోని పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలను అందిస్తూ పేద కుటుంబాలను ఆదుకుంటున్న కాటూరి మెడికల్ కాలేజీ, హాస్పిటల్ వారి సేవలు అభినందనీయమని ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రశంసించారు. శావల్యాపురం మండలం కారుమంచిలో కాటూరి మెడికల్ కాలేజీ, హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని ఆయన గురువారం సందర్శించారు. కాటూరి మెడికల్ కాలేజీ సీఈవో తృషాల్, అడ్మినిస్ట్రేషన్ అధికారి రంగారావులతో కలసి వైద్యశిబిరాన్ని రిబ్బన్ కట్‌చేసి జీవీ ప్రారంభించారు. కారుమంచి, చుట్టుపక్కల గ్రామాల నుంచి మొత్తం 370మంది రోగులు వైద్యశిబిరానికి హాజరై వైద్యపరీక్షలు చేయించుకొన్నారు. కాటూరి మెడికల్ కాలేజీకి చెందిన 40మంది వైద్యులు పాల్గొని రోగులకు ఈసీజీ, ఎకో, బీపీ, షుగర్, ఎక్స్‌రే తదితర వైద్యపరీక్షలు నిర్వహించారు. జీవీ చేతులమీదుగా రోగులకు మందులు పంపిణీ చేశారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్తిక వన సమారాధన



ఆటల్లో ప్రతిభ చూపిన మహిళలకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

వినుకొండ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): కార్తికమాసం ముగింపు సందర్భంగా వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీగుంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో కార్తిక వన సమారాధాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ మునగాల చిరంజీవి పాల్గొన్నారు. మహిళలకు పాటల పోటీలు నిర్వహించి వనిత సభ్యులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఖజ్జాయం విజయలక్ష్మి, ఐసీపీ జీవీఎల్ నాగేశ్వరరావు, గజవల్లి నాగ పవన్ కుమార్, చిలంకూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: కొండమెట్ల వద్ద ఉన్న లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహిళా సేవకుల ఆధ్వర్యంలో గురువారం కార్తిక మాసం ముగింపు సందర్భంగా రాజ్యశ్యామల మాత యాగాన్ని ఘనంగా నిర్వహించారు.

● రొంపిచర్ల: మండలంలోని విప్పర్లలో గంగాపార్వతి సమేత వల్లభేశ్వరస్వామి ఆలయంలో కార్తిక మాసం చివరి రోజు సందర్భంగా స్వామి వారికి విశేష పూజలను అర్చకులు చందలూరి పరమేశ్వరరావు నిర్వహించారు.

లూథరన్ పాఠశాల అభివృద్ధికి సహకరిస్తా

● రాష్ట్ర మైనార్టీ కమిషన్ యాక్టివ్ చైర్మన్ డాక్టర్ జాషువా

యడ్లపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు లూథరన్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి సహకరిస్తానని రాష్ట్ర మైనార్టీ కమిషన్ యాక్టివ్ చైర్మన్ డాక్టర్ జాషువా డానియేల్ పేర్కొన్నారు. గురువారం యడ్లపాడు లూథరన్ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించారు. ముందుగా ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి పాఠశాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం, ఆటస్థలం, వెనుక ఉన్న ఖాళీ స్థలాన్ని పరిశీలించారు. పాఠశాలకు తిరిగి పూర్వ వైభవం తెచ్చేందుకు చర్యలు చేపట్టాల్సిన చర్యలపై ఆలోచన చేయాలని సూచించారు. భవిష్యత్ కార్యాచరణ ప్రక్రియ న్యాయస్థానం, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల ఆధారంగా కొనసాగుతుందన్నారు. తాను కూడా లూథరన్ పాఠశాల విద్యార్థినేనని అంటూ పాఠశాల బలోపేతానికి విద్యార్థుల సమీకరణ అవసరమన్నారు. విద్యార్థుల సంఖ్యలేకుండా చట్టపరంగా ఏమీ చేయలేమని, విద్యాశాఖ కూడా ఎలాంటి సహకారం అందించే అవకాశం ఉండదన్నారు. ఆయన వెంట ఏఈఎల్‌సీ సెక్రటరీ టూ కంట్రోలర్ జేసు రత్నకుమార్, పల్నాడు జిల్లా డీఈవో చంద్రకళ, స్కూల్ ఎడ్యుకేషన్ జిల్లా ఏడీ ఉదయభాస్కర్, నరసరావుపేట డీవైఈవో ఎస్ఎం సుభాని, తహసీల్దార్ విజయశ్రీ, పాఠశాల హెచ్ఎం పద్మలత ఉన్నారు.

ఏఈఎల్‌సీ నిర్లక్ష్య వైఖరి వల్లే పాఠశాల మూసివేత

● లూథరన్ ఉన్నత పాఠశాల అభివృద్ధి కమిటీ

యడ్లపాడు, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): ఘన చరిత్ర కలిగిన యడ్లపాడు లూథరన్ ఉన్నత పాఠశాల మూసివేతకు ఆంధ్రా ఇవాంజిలికల్ లూథరన్ చర్చి (ఏఈఎల్‌సీ) నిర్లక్ష్య వైఖరే కారణమని పాఠశాల అభివృద్ధి కమిటీ ఆరోపించింది. గురువారం యడ్లపాడు లూథరన్ ఉన్నత పాఠశాల భవిష్యత్ కార్యాచరణపై పాఠశాల ప్రాంగణంలో జరిగిన సమావేశానికి స్కూల్ నిర్మాణ దాతల వారసులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చారు. అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు నూతలపాటి కాళిదాసు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కార్యదర్శి ముత్తవరపు రామారావు, దాతల వారసులు పోపూరి రమేష్‌బాబు, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, పోపూరి వెంకయ్య తదితరులు మాట్లాడారు. ప్రధానంగా ఏఈఎల్‌సీ పాఠశాల నిర్వహణ, టీచర్ల కొరతతో విద్యార్థుల చేరికలు జీరోకు చేరాయని ఆరోపించారు. పాఠశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా చుట్టూ ప్రహరీ నిర్మించడం, అన్యాక్రాంతమైన 13ఎకరాల భూమిని ఎలా తిరిగి రాబట్టిందన్న విషయాలను వారు వివరించారు. స్థానికేతర పాస్టర్లను పాఠశాలకు తెచ్చి మత విద్వేషాలు రేపేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. తాము పాఠశాల ఆస్తులకోసం ప్రాకులాడడం లేదని, దాతల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నిర్వహించాలని కోరుతున్నామన్నారు. పాఠశాల దాతలు అగ్రవర్ణాలకు చెందిన వారైనా నిర్మాణ నిర్వహణలో అన్ని వర్గాలవారి శ్రమ, కృషి, పట్టుదల ఉన్నాయన్నారు. ఈ విషయంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జోక్యం చేసుకుని విద్యాసంస్థ నిర్వహణ బాధ్యతను ప్రభుత్వానికి అప్పగించి పాఠశాలను నిర్మించి దాతల ఆశయాలను నెరవేర్చాలని కోరారు.

ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును కలిసిన టీడీపీ నాయకులు

నరసరావుపేట టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్‌గా పదవి వచ్చిన సందర్భంగా వినుకొండ నియోజకవర్గానికి చెందిన టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు గురువారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను కలిశారు. తనకు డైరెక్టర్ పదవి రావడానికి సహకరించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలను నరసరావుపేట ఎంపీ కార్యాలయంలో కలిసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, వినుకొండ నియోజకవర్గ సర్పంచ్ సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల కోటేశ్వరరావు, విడపలపాటి హనుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాల్లో అధికారుల పరిశీలన

చిలకలూరిపేట, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): వాడరేవు చిలకలూరిపేట మధ్య కొత్తగా నిర్మించిన 167ఏ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను అధికారులు గురువారం పరిశీలించారు. చిలకలూరిపేట రూరల్ సీఐ బి.సుబ్బనాయుడు, రూరల్ ఎస్ఐ జి.అనిల్ కుమార్, ఎన్‌హెచ్ అధికారులు పసుమర్రు నుంచి వింజనంపాడు వెళ్లే జంక్షన్, పసుమర్రు గ్రామం నుంచి చీరాల వైపు వెళ్లే జంక్షన్‌లను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు హెచ్చరిక బోర్డులు, సిగ్నల్ లైట్స్, విద్యుత్ దీపాలు, లోలెవెల్ స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటుకు ఆదేశించారు.

● నరసరావుపేట రూరల్: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావు తెలిపారు. నరసరావుపేట రూరల్ పోలీసుస్టేషన్ పరిధిలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న కొన్ని బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు చర్యల కోసం గురువారం డీఎస్పీ హనుమంతరావు, రవాణా శాఖ అధికారి పవన్‌కుమార్, విద్యుత్‌శాఖ, ఆర్‌అండ్‌బీ అధికారులు సంయుక్తంగా పర్యటించి పరిశీలించారు. అన్ని శాఖల సమన్వంతో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో 2టౌన్ సీఐ ఫిరోజ్, ట్రాఫిక్ సిఐ లోకనాథం, నరసరావుపేట రూరల్ ఎస్ఐ కిషోర్, విద్యుత్‌శాఖ, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏనుగుపాలెంలో పశువైద్య శిబిరం

వినుకొండటౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): పాడి పశువులు ఉన్న రైతులు ప్రభుత్వం సబ్సిడీపై గేదెలకు ఆడదూడ జన్మించే సెమెన్‌ను సద్వినియోగం చేసుకోవాలని వినుకొండ ఏరియా అసిస్టెంట్ డైరెక్టర్ నేలవల్లి శ్రీరాములు తెలిపారు. మండలంలోని ఏనుగుపాలెంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పశుసంవర్ధక శాఖ రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ చికిత్సలకు వైద్యం నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పీఎం సూర్యఘర్‌పై వెలుగు సిబ్బంది సమావేశం

బొల్లాపల్లి, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లటూరు కెనరా బ్యాంక్‌లో గురువారం సీబీఆర్ఎం కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. ఎంసీపీఎస్ పెండింగ్, శాన్షన్, గ్రాంట్, బ్యాంక్ లింకేజీ రుణాలు, పీఎం సూర్యఘర్, ప్రభుత్వేతర పథకాల గురించి సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ఏపీఎం రామాంజనేయులు, సీసీలు సైదులు, ఆశీర్వాదం, వీవోఏలు పాల్గొన్నారు.

జంతువధ శాలలోనే మాంసం విక్రయాలు చేపట్టాలి: కమిషనర్

వినుకొండ, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): తిమ్మాయపాలెం రోడ్డులోని జంతు వధ శాలలోనే మాంసం విక్రయాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గత కొంతకాలంగా రోడ్లపై మూగజీవాలను వధించి, మాంసం విక్రయించే కేంద్రాన్ని గురువారం కమిషనర్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసం విక్రయ ప్రాంతానికి సమీపంలో చర్చి, మసీదు, శివాలయం ఉండటం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తిమ్మాయపాలెం రోడ్డులోని జంతువధ శాలలో మాత్రమే విక్రయాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ ఉదయలక్ష్మి, పోలీస్ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్‌కు వాగ్దేవి విద్యార్థి ఎంపిక



షేక్ మహమ్మద్‌నిసాను అభినందిస్తున్న కళాశాల సెక్రటరీ, ప్రిన్సిపాల్

నరసరావుపేట టౌన్, నవంబరు 20 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి బ్యాడ్మింటన్‌కు వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థి షేక్ మహమ్మద్ నిసా ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు గురువారం తెలిపారు. జిల్లా అండర్ 19 ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పరవాడలో ఈ నెల 14, 15 తేదీలలో జరిగిన బ్యాడ్మింటన్ స్టేట్ మీట్‌లో ఈ ఘనత సాధించారన్నారు. ఎంపికైన షేక్ మహమ్మద్ నిసా జనవరి 10 నుంచి 15 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ నిసాను కళాశాల డైరెక్టర్లు కాట్ల రామకోటేశ్వరరావు, కె.రాజేంద్రప్రసాదు, పి.కృష్ణారావు, పీవీ అచ్యుతరావు, పీడీ ఆంజనేయులు అభినందించారు.